ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 7 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 329 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు!?




## వర్గీకరణ, రిజర్వేషన్ల పెంపునకు
# కేబినేట్ ఓకే

**రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మూడు బిల్లులు**
**ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ ఫ్యూచర్ సిటీ**
**30 వేల ఎకరాల్లో అభివృద్ధి.. 'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ' ఏర్పాటు**
**హెచ్ఎండీఏ పరిధిలోని 36 గ్రామాలు కూడా బదిలీ**
**మహిళా సంఘాల సభ్యుల వయసు 15 నుంచి 65**
**టీటీడీ తరహాలోనే యాదగిరిగుట్టకూ ట్రస్టు బోర్డు**
**10,954 గ్రామ పాలన అధికారుల నియామకం**
**అర్హులైన పాత వీఆర్ఓ, వీఆర్ఏలకు మళ్లీ చాన్స్**
**తెలంగాణకు పర్యాటక పాలసీ.. ఐదేళ్లకు ఆమోదం**
**కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు**
**రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు**




**హైదరాబాద్, మార్చి 6 (అక్షరం న్యూస్):**
షెడ్యూల్డు కులాల (ఎస్సీ) వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చట్టాలను రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సర్వేలు, కమిషన్ల నివేదికలు, మేధావులు, కుల సంఘాల అభిప్రాయాల ఆధారంగా విస్తృత కసరత్తు చేసి, చట్టాల రూపకల్పనకు మార్గాన్ని సుగమం చేసింది. ఈ మేరకు మూడు ముసాయిదా బిల్లులకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుతోపాటు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతంబీ విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి రెండు ముసాయిదా బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. వీటిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలని నిర్ణయించింది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రానికి తమ వాణిని వినిపించాలని తీర్మానించింది. ఇందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంజరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 9 గంటల వరకూ ఆరు గంటలపాటు సుదీర్ఘంగా కొనసాగింది. అనంతరం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాబినెట్ నిర్ణయాలను



### లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై
## రేవంత్ సర్కారు నజర్

-అఖిలపక్ష భేటీలు నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయం
-డిప్యూటీ సీఎం భట్టి, మాజీ మంత్రి జానారెడ్డికి బాధ్యత
-జానారెడ్డితో సీఎం భేటీ మర్మమూ ఇదే



### రేవంత్ రెడ్డితో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి
## మర్యాదపూర్వక భేటి



## చెరువుల అభివృద్ధికి ఆటంకాలు తొలగిస్తాం

**పరిసరాలను ఆహ్లాదంగా మార్చుతాం**
**కార్పొరేట్ సంస్థలు, స్థానికులు సహకారం అందాలి**
**పర్యాటక ఆకర్షణగా చెరువుల అభివృద్ధి**
**చెరువుల ఆక్రమణలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు**
**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

**హైదరాబాద్, మార్చి 6 (అక్షరం న్యూస్):**

చెరువుల అభివృద్ధిలో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. నగరంలో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారుకార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధులను అందించి చెరువుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అలాగే పరిసర ప్రాంతాల నివాసితుల్లో ఉన్నత వర్గాల వారు కూడా చేయూతనందించాలన్నారు.నానక్‌రామ్ గూడలోని ఖాజాగూడ పెద్ద చెరువుతో పాటు..



### బీఆర్ఎస్ హయాంలో
## ఆర్థిక విధ్వంసం

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 6 (అక్షరం న్యూస్):**
పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఊహించని రీతిలో ఆర్థిక విధ్వంసం జరిగిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. అంబర్‌పేట్ నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. అదేవిధంగా పలుచోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ కుటుంబం రూ.కోట్లు కొల్లగొట్టిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ, బీఆర్ఎస్ అడ్డంకిగా మారాయని ఫైర్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి అడుగడుగునా అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆటకం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇక నుంచి అయినా రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



## వాటర్ ట్యాంకర్ ను ఢీకొన్న కారు
### ముగ్గురు దుర్మరణం



### అమెరికన్లు, ఎన్నారైలే లక్ష్యంగా..
## సైబర్ దోపిడీ

**మాదాపూర్‌లో 62 మందితో కాల్‌సెంటర్.. పేపాల్ పేరిట ఫోన్లు**
**ఉద్యోగులుగా ఈశాన్య రాష్ట్రాల యువత**
**అక్రమ లావాదేవీలంటూ బెదిరించి సొమ్ము వసూలు**
**ఆ డబ్బును క్రిప్టో కరెన్సీగా మార్చి దుబాయ్‌కి మళ్లింపు**
**నిర్వాహకురాలు, ఉద్యోగుల అరెస్ట్**
**గుజరాత్‌కు చెందిన సూత్రధారి, మరో ఇద్దరు పరార్**
**అమెరికా వేళలతో నడిచే కాల్‌సెంటర్లపై నిఘా పెట్టండి..**
**పోలీసులకు డీజీ శిఖా గోయల్ సూచన**



## నాలుగు లైన్ల రహదారి పనులకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన



# వర్గీకరణ, రిజర్వేషన్ల పెంపునకు కేబినేట్ ఓకే

విలేకరులకు వెల్లడించారు.

ఎస్సీ వర్గీకరణపై ముసాయిదా బిల్లు

"ఎస్సీ వర్గీకరణకు దశాబ్దాలుగా పోరాటాలు జరిగాయి. సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన కొన్ని గంటల్లోనే.. దానిని తమ ఇందిరమ్మ ప్రభుత్వం తూ.చా. తప్పకుండా అమలు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అన్న మాట ప్రకారం.. జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేశారు. ఆయన ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించింది. కమిషన్ సిఫారసులను పునఃపరిశీలన చేయాలంటూ వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించాలంటూ మళ్లీ షమీమ్ అక్తర్ కమిషన్‌కు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండడానికి, మొక్కుబడిగా చేశారన్న ఇబ్బంది రాకుండా ఉండడానికి మళ్లీ కమిషన్‌కు అప్పగించాం. వీటిని పరిశీలించిన కమిషన్.. ప్రభుత్వానికి మరోసారి నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగా ముసాయిదా బిల్లును రూపొందించాం" అని పొంగులేటి వివరించారు. దీనిని రాబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి, చట్ట రూపంలో తీసుకురావాలని క్యాబినెట్‌లో నిర్ణయించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కుల గణన సర్వే, బలహీన వర్గాల సంఘాలు, మేధావుల సలహాలపై క్యాబినెట్‌లో చర్చించామని, ఈ వివరాలతో రాబోయే శాసన సభ సమావేశాల్లో బిల్లులను ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. గత శాసన సభలో (2017) 37 శాతంతో పెట్టినబిల్లును వాపసు చేయాలని నిర్ణయించామని తెలిపారు.

'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)' ఏర్పాటు

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ 'ఫ్యూచర్ సిటీ'గా ప్రకటించడం జరిగిందని, ఈ ప్రాంతంలోని ఏడు మండలాలు, 56 గ్రామాలను కలిపి 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)'గా ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. నాగార్జున సాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్యలో ఉన్న దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. "ఈ 56 గ్రామాలతోపాటు ఇదివరకు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న 36 గ్రామాలను ఎఫ్‌సీడీఏకు బదిలీ చేయడం జరిగింది. దీనికి 90 పోస్టులను మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదించింది. హెచ్ఎండీఏ పరిధిని రీజినల్ రింగు రోడ్డు దాటి 2 కిలోమీటర్ల బఫర్ జోన్ వరకు విస్తరించడం జరిగింది. అంటే... 11 జిల్లాలు, 104 మండలాలు, 1,355 గ్రామ పంచాయతీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉంటాయి. మరో 332 రెవెన్యూ గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి రాబోతున్నాయి" అని వివరించారు.

మహిళా గ్రూపుల్లో సభ్యుల అర్హత వయసు పెంపు

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న చిత్తశుద్ధితో ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద 'ఇందిరా మహిళా శక్తి పాలసీ-2025'ని క్యాబినెట్ ఆమోదించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి భద్రత, సహాయాన్ని అందించారో అదే మాదిరిగా ఇప్పుడు వారి అభివృద్ధి కోసం పాలసీని తెస్తున్నామన్నారు. "గతంలో గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలను సెర్ప్ కింద, పట్టణ ప్రాంత మహిళా సంఘాలను మెప్మా కింద పెట్టారు. ఇకపై రాష్ట్రంలో ఈ మహిళా సంఘాలన్నీ ఒకే గొడుగు కింద ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి గ్రూపుల్లో గతంలో 60 ఏళ్లకే సభ్యులకు రిటైర్మెంట్ ఉండేది. దీనిని 65 సంవత్సరాలకు పొడిగించాం. గతంలో 18 ఏళ్లు నిండినవారికే సభ్యులుగా చేరే అవకాశం ఉండేది. ఇప్పుడు దీనిని 15 ఏళ్లకు కుదించాం. అంటే... 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల మధ్య వయసువారు మహిళా శక్తి గ్రూపుల్లో సభ్యులుగా ఉండొచ్చు" అని వివరించారు.

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష భేటీ

"కేంద్ర ప్రభుత్వం దురాలోచనతో లోక్‌సభ నియోజక వర్గాలను పునర్విభజన చేయాలని అనుకుంటోంది. ఉత్తరం, దక్షిణం అనే భావనతో దక్షిణాదికి నష్టం చేయాలని యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆలోచనపై చర్చించాలని, పునర్విభజనను పక్కాగా చేపట్టాలన్న డిమాండ్‌తో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించాం. ఉత్తరాదికి లాభం చేకూరకుండా, దక్షిణాదికి నష్టం జరగకుండా చూడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. ఇందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించాం" అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఉత్తరాదికి పెంచే దామాషా పద్ధతిలోనే దక్షిణాదికి కూడా సీట్లు పెంచాలంటూ డిమాండ్ చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

క్యాబినెట్‌లో తీసుకున్న ఇతర నిర్ణయాలు..

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు మాదిరిగానే యాదగిరిగుట్ట నర్సింహస్వామి ఆలయానికి ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అందుకు వీలుగా తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్- 1987ను సవరించాలని నిర్ణయించాం.

గడిచిన పదేళ్లలో తెలంగాణ పర్యాటక రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. రాష్ట్రంలో అనేక టూరిస్టు స్పాట్‌లు ఉన్నా, ఒక పాలసీ లేకపోవడం వల్ల నష్టం జరిగింది. తెలంగాణకు కూడా ఒక టూరిజం పాలసీ ఉండాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు 'తెలంగాణ టూరిజం పాలసీ-2025-30'ను ఆమోదించడం జరిగింది. రాష్ట్రంలోని 27 టూరిజం స్పాట్‌లను ప్రత్యేక పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. రాబోయే ఐదేళ్లలో దీనివల్ల రూ.15 వేల కోట్లకు తగ్గకుండా పెట్టుబడులు వచ్చేలా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

మేలో జరిగే 'మిస్ వరల్డ్' పోటీలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల నుంచి వచ్చే అతిథులకు లోటు జరగకుండా చూడాలని నిర్ణయించడం జరిగింది.

రెవెన్యూ శాఖకు సంబంధించి 10,954 రెవెన్యూ గ్రామాలకు నాథుడు లేరు. గడిచిన పదేళ్లలో ప్రజలు ఇబ్బందిపడ్డారు. సీఎం, మంత్రులు చెప్పిన మాట ప్రకారం.. వీటికి గ్రామపాలన అధికారులను నియమించాలని నిర్ణయించడం జరిగింది. గతంలో రద్దు చేసిన వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థలోని అర్హులైన వారిని ఈ పోస్టుల్లో నియమించాలని నిర్ణయించడం జరిగింది.

శంషాబాద్ మండలంలో 100 పడకల ఈఎసఐ ఆస్పత్రి నిర్మాణానికి 5.15 ఎకరాలు కేటాయించడం జరిగింది.

పారాలింపిక్స్-2024 కాంస్య పతక విజేత దీప్తి జీవాంజికి ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం.

కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలను గత ప్రభుత్వంలో మొక్కుబడిగా ఏర్పాటు చేశారు. వాటికి పోస్టులను కేటాయించలేదు. అందుకే, వాటికి 361 పోస్టులను మంజూరు చేయాలని నిర్ణయం.

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలోని గురుకుల పాఠశాలలకు 330 రెగ్యులర్, 165 ఔట్‌సోర్సింగ్.. మొత్తం 495 పోస్టులకు ఆమోదం

# లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై రేవంత్ సర్కారు నజర్

**హైదరాబాద్, మార్చి 6 (అక్షరం న్యూస్):**

జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తూ తెలంగాణ సర్కారు ప్రత్యక్ష కార్యాచరణలోకి దిగింది. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా పునర్విభజన జరగాలనే నినాదంతో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను ఒకతాటిపైకి తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ప్రభుత్వ పరంగా అఖిలపక్ష సమావేశాలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సమావేశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించాలని సచివాలయంలో గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గ పునర్విభజన జరిగితే.. కుటుంబ నియంత్రణను కచ్చితంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వివిధ వేదికలపై సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై గురువారం క్యాబినెట్‌లోనూ చర్చించారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గనున్నందున ఈ విధానాన్ని నిరసిస్తూ అఖిలపక్ష సమావేశాల్లో చర్చించాలని నిర్ణయించారు.

ఏ ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరగాలన్నది ఈ సమావేశాల్లో తీర్మానించి కేంద్రానికి పంపనున్నారు. తొలి సమావేశం త్వరలో హైదరాబాద్‌లోనే జరగనుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. కాగా, జానారెడ్డి నేతృత్వంలో అఖిలపక్ష సమావేశాలు నిర్వహించాలని క్యాబినెట్లో నిర్ణయించడానికి ముందు.. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయనతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అన్ని పార్టీలను, పక్షాలను ఒక తాటిపైకి తీసుకురాగల పెద్దరికం ఉన్నందున.. అఖిలపక్ష సమావేశాల బాధ్యతను అప్పగిస్తున్నామని, దీన్ని స్వీకరించాలని జానారెడ్డిని సీఎం కోరినట్లు సమాచారం. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీ వెళ్లనున్నారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు అక్కడ జరిగే ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో పాల్గొని హైదరాబాద్‌కు తిరిగి వస్తారు. ఇక, శనివారం సాయంత్రం పరేడ్‌గ్రౌండ్‌లో జరిగే మహిళా శక్తి సదస్సులో సీఎం పాల్గొంటారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానంతో చర్చించేందుకు శనివారం సాయంత్రం లేదా ఆదివారం ఆయన మరోమారు ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# చెరువుల అభివృద్ధికి ఆటంకాలు తొలగిస్తాం

నెక్నాంపూర్‌లోని ఇబ్రహీంబాగ్ చెరువును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖాజాగూడ చెరువు అభివృద్ధిలో తలెత్తిన ఇబ్బందులను ఈ సందర్భంగా అక్కడ పనులు చేపట్టిన ఎన్ఎస్ఎల్ ఇన్‌ఫ్రా, దివ్యశ్రీ ఇన్‌ఫ్రా ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడికక్కడే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి.. చెరువులోకి మురుగు నీరు చేరకుండా కాలువ డైవర్షన్ పనులు చేపట్టాలని సూచించారు. పర్యాటకంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకునేలా ఈ చెరువు పరిసరాలను అభివృద్ధి చేయాలని.. ఇందుకు పర్యటకాభివృద్ధి సంస్థ కూడా భాగస్వామ్యం కావాలని.. పర్యటనలో ఉన్న ఆ సంస్థ ఏజీఎం వరప్రసాద్‌కు కమిషనర్ సూచించారు. నెక్నాంపూర్లోని ఇబ్రహీంబాగ్ చెరువు ఆక్రమణలను ఇటీవలే తొలగించామని.. ఇప్పటికే ఈ చెరువును కొన్ని సంస్థలు దత్తత తీసుకున్నాయని.. ఈ పనులు వేగంగా జరగాలని కమిషనర్ రంగనాథ్ సూచించారు. దుర్గం చెరువు, ఖాజాగూడ చెరువు, మల్కం చెరువు, ఫిలింనగర్ చెరువుల నుంచి వరద నీరు ఇబ్రహీంబాగ్ చెరువుకు చేరేదని స్థానికులు, అధికారులు తెలిపారు. నివాస ప్రాంతాలు పెరిగిపోవడంతో ఈ చెరువులు, నాళాలు మురుగుతో నిండిపోయాయని స్థానికులు కమిషనర్‌కు చెప్పారు.

మురుగు నీటిని డైవర్ట్ చేసి ఇబ్రహీంబాగ్ చెరువును కాపాడలని స్థానికులు కమిషనర్‌ను కోరారు. మురుగు కంపుతో పాటు.. దోమలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.

ఇబ్రహీంబాగ్ చెరువులోకి మురుగు చేరకుండా.. నాలాలను డైవర్ట్ చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. కాలువల డైవర్షన్‌తో పాటు.. ఎస్‌టీపీలు ఏర్పాటుకు, సుందరీకరణ పనులకు స్థానికుల నుంచి కూడా సహకారం అందాలని కమిషనర్ కోరారు.

చెరువుల ఆక్రమణలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని.. చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులు పూర్తయితే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని కమిషనర్ చెప్పారు. అల్కాపూరి కాలనీ, వెసెల్లా మెడోస్, ఈవీవీ కాలనీ ఇలా చెరువుపై భాగంలో ఉన్న ప్రాంతావారికి ఇబ్రహీం చెరువు ఆహ్లాదాన్నిస్తుందన్నారు.

# భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు!?

### ఐఎఫ్ఎస్ అధికారులకూ స్థానచలనం
### పనితీరు ఆధారంగా పోస్టింగ్‌లు
### ఆరోపణలున్న పోలీసు అధికారులపై వేటు!
### ఇద్దరు కమిషనర్లు, ఎస్పీల మార్పు?
### ముఖ్యమంత్రి వద్దకు చేరిన దస్త్రం!

**హైదరాబాద్, మార్చి 6 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైంది. భారీ స్థాయిలో అఖిల భారత సర్వీసుల అధికారులకు స్థానభ్రంశం కలగనుంది. 'ఓ ఎస్పీ పోస్టింగ్ రాగానే దుకాణం మొదలుపెట్టారు. మరో ఐపీఎస్ శిక్షణ పూర్తి కాగానే యూనిఫాం వేసుకుని పంచాయితీలు ప్రారంభించారు. ఎస్పీలు, కలెక్టర్లు ఏసీ గదులు వదిలి జనంలోకి రావడం లేదు. ఉన్నతాధికారులు మారాలి. జనంలోకి వెళ్లాలి. పనితీరు మార్చుకోవాలి' అని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అఖిల భారత సర్వీసుల అధికారులను పెద్ద ఎత్తున బదిలీ చేసేందుకు సర్కారు సన్నద్ధమవుతోంది. ఐఏఎస్, ఐపీఎసతో పాటు ఐఎఫ్ఎస్ అధికారులనూ బదిలీ చేయనున్నట్లు సమాచారం. అధికారుల పనితీరు ఆధారంగా బదిలీలు, పోస్టింగ్‌లు ఉంటాయని తెలుస్తోంది. బదిలీల దస్త్రం ముఖ్యమంత్రికి వద్దకు చేరినట్లు సమాచారం.

పోలీస్ శాఖలో అనూహ్య మార్పులు?

పోలీస్ ఉన్నతాధికారుల పనితీరు ఆధారంగా బదిలీలకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారుల పనితీరుపై నిఘా వర్గాల నుంచి సీఎం రేవంత్‌రెడ్డికి అందిన సమాచారం ప్రకారం అనూహ్య మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇద్దరు కమిషనర్లు, పలు జిల్లాల ఎస్పీలు, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌లోని పలువురు డీసీపీలను బదిలీ చేయనున్నారని తెలుస్తోంది. జిల్లాలు, కమిషనరేట్లలో పనిచేస్తున్న పలువురు ఐపీఎస్ అధికారులు ఠంఛన్‌గా ఆఫీసు సమయానికి వచ్చి సాయంత్రం 6 గంటలకల్లా ఇళ్లకు చేరుతున్నారని సీఎంకు ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. కొందరు పోలీసు అధికారులు రాత్రి వరకు కార్యాలయాలు, క్షేత్రస్థాయిలో ఉండి శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుండగా.. మరికొందరు విధులు ముగించామా? లేదా? అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఇద్దరు కమిషనర్ల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, కింది స్థాయి పర్యవేక్షణ కరవైందని నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఒక కమిషనర్ అయితే కార్యాలయానికే పరిమితమయ్యారని, కమిషనరేట్ పరిధిలో తిరగడమే మానేశారని.. ఈ సారి ఆయనపై వేటు తప్పదని పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక జిల్లాల ఎస్పీల్లో కొందరి పనితీరు బాగా లేదని, కొందరు డీసీపీలపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని తెలిసింది. ఆరోపణలున్న అధికారులపై వేటు తప్పదని సమాచారం. అయితే సీనియర్ ఐపీఎసల బదిలీలు ఎక్కువగా ఉండే అవకాశాలు కనిపించడం లేదు. ఈ ఏడాది డీజీపీ జితేందర్‌తో సహా ఆరుగురు సీనియర్ ఐపీఎస్‌లు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పైస్థాయి బదిలీలను కొంత కాలం తర్వాత చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.

### రేవంత్ రెడ్డితో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి
# మర్యాదపూర్వక భేటి

**హైదరాబాద్, మార్చి 6 (అక్షరం న్యూస్):**

ఖమ్మం %-% నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలికి ఎన్నికైన పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేడు మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీ హిల్స్ లోని సిఎం నివాసానికి వెళ్లిన శ్రీపాల్ రెడ్డి ముఖ్యమంత్రికి బొకే ఇచ్చారు.. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డిని దుశ్శాలువతో రేవంత్ సత్కరించి అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి సహకరిస్తామని ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ తెలిపారు.

# నాలుగు లైన్ల రహదారి పనులకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన

ఖమ్మం : ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండల కేంద్రం నుంచి వల్లభి వరకు 5 కిలోమీటర్లు (ముదిగొండ పట్టణ పరిధిలో) ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజ్, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందుకు గాను 28కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆ పనులకు ముదిగొండ మండల కేంద్రంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంకర్ ను ఢీకొన్న కారు

**హైదరాబాద్, మార్చి 6 (అక్షరం న్యూస్):**

రంగారెడ్డి జిల్లాలో వాటర్ ట్యాంకర్ ను ఢీకొన్ని ప్రమాదంలో ముగ్గురు దుర్మరం చెందారు.. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఎగ్జిట్ 13 వద్ద రాములు వాటర్ ట్యాంకర్ తో చెట్లకు నీళ్లు పడుతున్నాడు. వెనుకనుంచి వేగంగా వచ్చిన బ్రీజా కారు రాములుతో పాటు ట్యాంకర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు వ్యక్తులు కూడా మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారు నడిపిన వ్యక్తి శేరిలింగంపల్లి చెందిన కృష్ణ రెడ్డిగా గుర్తించారు. పెద్ద అంబర్‌పేట్ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్న కారు రావిర్యాల టోల్గేట్ సమీపంలోకి రాగానే అదుపుతప్పి ట్యాంకర్ ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని తేల్చారు.. కేసు నమోదు చేసుకున్న ఆదిభట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### అమెరికన్లు, ఎన్నారైలే లక్ష్యంగా..
# సైబర్ దోపిడీ

**హైదరాబాద్, మార్చి 6 (అక్షరం న్యూస్):**

అమెరికా పౌరులనే లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టయింది. ఇందుకోసం ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్ నిర్వాహకురాలు, 62 మంది ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ షికా గోయల్ గురువారం విలేకరులకు వెల్లడించారు. మాదాపూర్‌లో ఎక్సిటో సొల్యూషన్స్ పేరిట హైదరాబాద్‌కు చెందిన చందా మనస్విని ఓ కాల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇందులో పనిచేయడానికి ఈశాన్య రాష్ట్రాలకు చెందిన యువతీయువకులను నియమించుకున్నారు. వీరంతా అమెరికన్ పౌరులు, ఎన్నారైలకు కాల్ చేసి.. తాము పేపాల్ సిబ్బంది అని నమ్మించేవారు. దుబాయ్‌కి చెందిన ఆజాద్, విక్కీ ద్వారా పేపాల్ ఖాతాదారుల వివరాలను సేకరించేవారు. టార్గెట్ చేసిన వినియోగదారులకు ముందు మెయిల్ చేసి ఒక కస్టమర్ కేర్ సెంటర్ నంబరు ఇచ్చేవారు. ఖాతాదారులు ఆ నంబరుకు ఫోన్ చేయడంతో మనస్విని బృందం రంగంలోకి దిగేది. మీ పేపాల్ ఖాతాలో 500-1000 డాలర్ల వరకు అక్రమ లావాదేవీలు జరిగాయని చెప్పేవారు. పేపాల్ నుంచి అదనంగా పొందిన డబ్బు తిరిగి ఇవ్వకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించేవారు. ఇలా అమెరికన్ పౌరుల నుంచి కాజేసిన సొమ్మును వివిధ ఖాతాల ద్వారా క్రిప్టో కరెన్సీగా మళ్లించి దుబాయ్‌కి పంపిచేవారు. ఈ దందాకు సూత్రధారి గుజరాత్‌కు చెందిన కైవన్ పటేల్ అలియాస్ జాదు భాయ్, దుబాయ్‌లో ఉండే అతని సోదరుడు విక్కీ, వీరి మరో భాగస్వామి ఆజాద్ అని షికా గోయల్ తెలిపారు. ఈ ముగ్గురూ పరారీలో ఉన్నారన్నారు. వీరితో కలిసి మనస్విని ఈ కాల్ సెంటర్‌ను నడుపుతున్నారని చెప్పారు. ఉద్యోగుల్లో 22 మంది మహిళలు, 41 మంది పురుషులు ఉన్నారని.. మనస్విని సహా వీరందరికీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.

తెలిసే నేరం చేశారు..

ఈశాన్య రాష్ట్రాల నుంచి పొట్టకూటి కోసం హైదరాబాద్ వచ్చి కాల్ సెంటర్ నిర్వాహకుల వలలో చిక్కిన యువతను అరెస్టు చేయడం సరైన నిర్ణయమేనా? అని విలేకరులు ప్రశ్నించగా.. వారంతా నేరం చేస్తున్నామని తెలిసే కాల్ సెంటర్‌లో పనిచేశారని, అందుకే అరెస్టు చేశామని గోయల్ చెప్పారు. తెలంగాణలో సైబర్ నేరాలను పూర్తిగా అరికట్టడం కోసమే కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మాదాపూర్ కాల్ సెంటర్‌లో పనిచేసిన వాళ్లంతా అమెరికా కాలమానం ప్రకారం షిఫ్టుల్లో పనిచేశారన్నారు. ఇలాంటి షిఫ్టుల్లో నడుస్తున్న కాల్ సెంటర్లలో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహించాలని.. వారేం పని చేస్తున్నారో నిఘా పెట్టాలని గోయల్ సూచించారు.

# లెన్స్‌కార్ట్'తో తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తం

**1500 కోట్లతో రావిర్యాలలో లెన్స్‌కార్ట్ ప్లాంట్..2 వేల మందికి ఉద్యోగాలు: మంత్రి దుద్దిళ్ల**

**హైదరాబాద్, మార్చి 6 (అక్షరం న్యూస్):**

ప్రపంచంలోనే అతిపెద్ద.. కళ్లద్దాల తయారీ పరిశ్రమ కార్యకలాపాలు అతి త్వరలోనే తెలంగాణలో ప్రారంభం కానున్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు అన్నారు. ప్రముఖ కళ్లజోళ్ల బ్రాండ్ లెన్స్‌కార్ట్ ఏర్పాటు చేస్తున్న ఈ పరిశ్రమతో తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తం కానుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ సమీపంలోని రావిర్యాలలో 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న లెన్స్‌కార్ట్ విజన్ ఫ్యాక్టరీ నిర్మాణానికి మంత్రి శ్రీధర్‌బాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమ ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం, లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య గతేడాది డిసెంబర్ 8న ఒప్పందం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. లెన్స్‌కార్ట్‌కు రాజస్థాన్‌లో ఇప్పటికే ఓ తయారీ యూనిట్ ఉందని, రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్లాంట్ ప్రపంచంలోనే అతి పెద్దదని తెలిపారు. లెన్స్‌కార్ట్ పరిశ్రమ రాష్ట్రానికి తలమానికం కానుందని అన్నారు. రూ.1500 కోట్లతో ఏర్పాటు చేయబోయే ప్లాంట్ ద్వారా సుమారు 2వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

పరిశ్రమలో ఉద్యోగ కల్పనలో స్థానికులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని లెన్స్‌కార్ట్ యాజమాన్యానికి సూచన చేశామని తెలిపారు. రెండేళ్లలో ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని, నాలుగేళ్లలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలవుతాయని చెప్పారు. ఈ పరిశ్రమలో తయారయ్యే ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతాయని మంత్రి తెలిపారు. దీంతో తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తం అవుతుందన్నారు. ఇక, ప్రపంచ స్థాయి పరిశ్రమలకు రంగారెడ్డి జిల్లా నిలయంగా మారుతోందని ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, లెన్స్‌కార్ట్ ప్రతినిధులు చౌదరి, సుమిత్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న మహేశ్వరం డీసీపీ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు గురువారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పోలీసు శాఖను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా అన్నారు.



# సీతారాముల కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించాలి..

### భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగొద్దు
### అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / మార్చి6/ అక్షరం న్యూస్ :**
శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు మరియు ఏరు ఫెస్టివల్ విజయవంతంగా జరగడానికి అధికారులు కలిసికట్టుగా ఉండి విధులు ఎలా నిర్వహించారో మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేడ్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా 75 శాతం టిక్కెట్లు కేటాయించాలని, 25 శాతం మాన్యువల్ గా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. అలాగే లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని, సెక్టర్ లలో భారీకేడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి మరియు పోలీస్ శాఖ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భారీ కేడ్లు పటిష్టంగా జరిగేలా చూడాలని, నాసిరకంగా భారీకేడ్ల నిర్వహణ చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కళ్యాణం మరియు పట్టాభిషేకం విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని అలాగే విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా టెంపరరీ టాయిలెట్లు మరియు ఐటీసీ ద్వారా నిర్మాణం చేపట్టే టాయిలెట్లు ఈనెల 31 వరకు పూర్తయ్యేలా చూడాలని, ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు మంచినీటి పరీక్షలు నిర్వహణకు సిబ్బందిని నియమించాలని, ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పర్మినెంట్ గా మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డి ఈ కు సూచించారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు లోతు ప్రాంతానికి వెళ్లకుండా మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయాలని, అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురుతున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, భక్తులు ఎక్కడపడితే అక్కడ చిరు తిండ్లు తినడం వలన ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని అందుకు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు బస్టాండ్ నుండి కళ్యాణం జరుగు ప్రదేశానికి రావడానికి ఆటో చార్జీలు అధికంగా వసూలు చేయకుండా పరిమితికి మించి ఆటోలో ప్రయాణించకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఆర్టీవో చూసుకోవాలని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది కళ్యాణం జరుగు ప్రదేశాలలో ముఖ్యమైన కూడళ్లలో ఫైర్ ఇంజన్లు ఏర్పాట్లు చేయాలని, హోటళ్లలో బయట అమ్మకాలు జరిగే టిఫిన్స్ సెంటర్లలో ఆహారాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ 24 గంటలు తనిఖీ చేయాలని, దేవస్థానంలో మరియు ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తుల కొరకు జిల్లా నలుమూలలకు వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని, కళ్యాణం వీక్షించడానికి ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి శాఖ అధికారులు మూడు హెలిపాడ్లను తయారు చేయించి సిద్ధంగా ఉంచాలని, కొత్తగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జి ఎంట్రెన్స్లో దేవస్థానం డిజైన్ లో శిలాఫలకం తయారు చేయించాలని అన్నారు. అలాగే పర్ణశాలలో కూడా కళ్యాణం వీక్షించడానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం సీతారామ కెనాల్ పనులు జరుగుతున్నందున భక్తులు గోదావరిలోకి వెళ్లి స్నానాలు చేసే అవకాశం లేనందున షవర్ బాతులు ఏర్పాట్లు చేయాలని, భద్రాచలంలో స్వామివారి కల్యాణానికి చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే పర్ణశాలలో కూడా చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు శానిటేషన్ పరంగా ప్రత్యేక చర్యలు చేపడతామని, ఉదయం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచుకొని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయిస్తామని, అలాగే టెంపరరీ టాయిలెట్లు పర్మినెంట్ టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా జరిగేలా గ్రామ పంచాయతీ తరపున చూస్తామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులను అప్రమంతంగా ఉంచి సక్రమంగా విధులు నిర్వహించేలా చూస్తామని, ఐటీడీఏ ప్రాంగణంలో ముస్తాబు చేస్తున్న గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన ప్రారంభించడానికి సన్న హాలు చేస్తున్నామని, అలాగే ముక్కోటి ఏకాదశి సమయంలో గిరిజన మహిళల యొక్క స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన వంటకాలు మరియు మిల్లెట్ బిస్కెట్లు కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు నాయకపోడు కల్చర్ కు సంబంధించిన ప్రతిమలు, భక్తులకు విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలా మా శాఖ తరపున దాదాపు రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల ప్రతిష్ట భారీ బందోబస్తుతో పాటు భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని, కళ్యాణం జరుగు మిథిలా స్టేడియం మరియు పార్కింగ్ ప్లేస్, భక్తులు సేద తీరే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని అన్నారు. అనంతరం ఈనెల 8వ తారీఖు నాడు జరిగే మహిళా దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ను అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి రోహిత్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధుసూదన్, దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 06 / అక్షరం న్యూస్ :**



మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి డిఆర్ఎస్ పార్టీ అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ సాయి గౌతమ్ నగర్ పరిసర ప్రాంతాల్లో గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ నిర్వహించారు. అందులో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. చెత్తాచెదారంతో నిండి ఉన్న ముష్కిం చెరువుకు సమీపంలో ఉన్న నేపథ్యంలో కాలనీలో దోమలు తీవ్రమై అనారోగ్యాల భారీన పడుతున్నారన్నారు. కొంతమంది స్వార్థపరులు లోతుగా బోర్లు వేసి నీటిని తోడి ట్యాంకర్లకు ట్యాంకర్లు అమ్మకాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని అనుమతులు లేకుండా నీటిని అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం విద్యుత్ కోతలను తగ్గించాలని వీధి కుక్కలతో పిల్లలు వృద్ధులు మహిళలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. వాటిని షెల్టర్ హోమ్లకు తరలించాలన్నారు. అలనాటి పెర ఉన్న హోటల్ వారి వేడివేడి ఆవిరి లోయర్ల ద్వారా బయటకు వదలడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక సమస్యలు ఎదురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా వీటన్నింటినీ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పార్టీ నాయకుల దృష్టికి తీసుకు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గుట్టమీద నరేందర్, సంఘం శ్రీకాంత్, ఉపేందర్ నాథ్ రెడ్డి, యాలాల కిరణ్, భానుచందర్, కందాట ప్రవీణ్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# బిజెపి శ్రేణుల సంబరాలు

**కరీంనగర్ /చిగురుమామిడి/మార్చ్ 06 (అక్షరం న్యూస్)**

కరీంనగర్, అదిలాబాద్, మెదక్ ,నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి ఘనవిజయం సాధించడంతో చిగురుమామిడి మండల కేంద్రంలోబిజెపి పార్టీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరైయ్యారు ఈ సంధర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీకి ఓటు వేసి ఆదరించిన చిగురుమామిడి మండల పట్టభద్రుల కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ గెలుపులో క్రియాశిలకంగా పనిచేసిన మండల బీజేపీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, అచ్చ రవీందర్, గునుకూల మధుసూదన్ రెడ్డి, తాజా మాజీ ఉప సర్పంచ్ బుద్దర్తి మహేందర్, కంది శంకర్, సతీష్, లొకిని ఆంజనేయులు, పేందోట రఘునాథ్ చారీ,పడాల శ్రీనివాస్ ,బుర్ర శ్రీనివాస్, గొల్లపల్లి సదాచారి, సంధవేణి బాలయ్యా, చెరకు రాజయ్య, వెంకటేష్ పెండ్యాల రాజేందర్ బరిగేలా మోహన్ రాజిరెడ్డి శ్యమకూర శేఖర్ రెడ్డి ఆకుల అజయ్ నడిగోట్టు కిరణ్ మామిడి రమేష్ కన్నం శ్రీనివాస్ నిమ్మ రమాకాంత్ గుళ్ళ సంపత్ ఎన్నం సంతోష్ దొంత కరుణాకర్ పొన్నం శ్రీకాంత్ ముదిగిరిరి పోలోజు వెంకటస్వామి మళ్ళం సతీష్ గుళ్ళ సంతోష్ ఆరేళ్ల శ్రీనివాస్ కానవేణి రజనీకాంత్ బండి సందీప్ సిద్దెంకి అనిల్ కోయాడ నాగర్జున బాయిని సందీప్ జూపాక రాకేష్ శరత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్‌ను సన్మానించిన తిరుమల గార్డెన్ కాలనీవాసులు



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 06 / అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏడవ డివిజన్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అన్నివేళలా కృషి చేశానని మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. కార్పొరేషన్ తిరుమల గార్డెన్ కాలనీవాసులు మాజీ కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ వార్డుకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేసినట్లు తెలిపారు. మంచినీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తరతర సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఇంకా డివిజన్లో ఉన్న అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి పెట్టామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సోదరుని నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి: గుడిపాడు రోడ్ లోనిమువ్వా విజయబాబు సోదరునిమువ్వా జగదీష్, కల్పన గార్ల నూతన గృహప్రవేశ వేడుకలో టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పొంగులేటి, మువ్వా అభిమానులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 06 / అక్షరం న్యూస్ :**
ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిని ఉపేక్షించేది లేదని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ తెలిపారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ యూనిఫామ్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వాహనం నెంబరు నాలుగు వైపులా ఉండేలా, వాహనంకు పత్రాలు ఉండేలా బస్టాప్ లలో ఆటోలు ఆగకుండా ఉండుట గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి: కాకర్లపల్లి గ్రామానికి చెందిన కొప్పుల గోవర్ధన్ రావు లక్ష్మి దంపతుల కుమారుడైన సతీష్ వివాహ మహోత్సవం వేడుకలో వధూవరులను టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# అనాధలైన పిల్లలకు ఆర్థిక సహాయం చేసిన జర్నలిస్ట్ మాల మునిస్వామి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి06/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలో కొద్ది రోజుల క్రితం తల్లిదండ్రులు భారతి గుండె నొప్పితో మరణించగా, భార్య మృతిని ఆర్థిక పరిస్థితులను తట్టుకోలేక భర్త వీరేష్ క్రిమిసంహారక మందును సేవించి భౌతికంగా దూరమైన సంఘటన అందరికీ తెలిసిన విషయమే. ఇద్దరూ తల్లిదండ్రులు చనిపోవడంతో వారి ముగ్గురు పిల్లలు అనాధలుగా మారిపోయారు. వారి కుమారులు నందకిషోర్, గణేష్, కూతురు వైష్ణవి జీవితాలు అంధకారంలోకి వెళ్లిన విషయం తెలుసుకున్న అయిజ పట్టణం కు చెందిన జర్నలిస్టు మాల మునిస్వామి గురువారం చర్ల గార్లపాడు గ్రామానికి చేరుకొని తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల నివాసంకు జర్నలిస్ట్ మాల మునిస్వామి చేరుకొని నందకిషోర్ కు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో కూడా ఆ యొక్క కుటుంబానికి అండగా ఉంటామని పిల్లలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఎం.మునిస్వామి మాట్లాడుతూ అనాధలుగా మిగిలిన నందకిషోర్, గణేష్, వైష్ణవి జీవితాలు, కుటుంబ నేపథ్యం చూస్తుంటే ఎవరికైనా కంటతడి పెట్టిస్తుందని అన్నారు. మేం చేసిన ఈ చిన్ని సహాయం కుటుంబానికి భరోసా కాకపోయిన కొంతైనా వీరికి ఆసరా ఉంటుందనే సంకల్పంతో, వీరికి భరోసా, మనోధైర్యం ఇచ్చిన వాళ్ళమవుతామని అన్నారు. ఇకపై కూడా మానవతవాదులు ఈ కుటుంబానికి అండగా నిలవాలని ఆయన కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మునిస్వామి వెంట న్యూస్ రిపోర్టర్ బిజ్వారం ఎస్.తిరుమలేష్, నందకిషోర్ కుటుంబ సభ్యులు వున్నారు

# వివాహ వేడుకలో పాల్గొని వరుడు ను ఆశీర్వదించిన...టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)**
కల్లూరు: చంద్రుపట్ల గ్రామం లో పొట్రు సత్యనారాయణ జ్యోతి దంపతుల కుమారుడైన వంశీ కృష్ణ వివాహ వేడుకలో టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు హాజరై వరుడు నుఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, పొంగులేటి, మువ్వా, అభిమానులు పాల్గొన్నారు.

# 2025 వ సంవత్సరపు లైఫ్ సర్టిఫికెట్స్ ఇవ్వనివారి లిస్టు ఆల్ పెన్షనర్స్ ఆఫీసులో సిద్ధముగా ఉన్నవి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 6/ అక్షరం న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు20 25 సంవత్సరమునకు లైఫ్ సర్టిఫికెట్లుఇంకనూ ఇంతవరకు ఇవ్వనివారు 4%శీ%6 మంది ఉన్నారు. ఈ 406 మంది విశ్రాంత ఉద్యోగుల లిస్టు పాత ఎల్ఐసి రోడ్డులో గలఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సిద్ధముగా ఉన్నది. కావున ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో ఉన్న లిస్టు చూసుకొని లిస్టులో పేరు ఉన్నవారు త్వరితగతిన లైఫ్ సర్టిఫికెట్స్ ను భద్రాచలం ఎస్. టి. ఓ. కార్యాలయముకు అందేలా మీసేవ పోలియో ద్వారా గాని జీవన్ ప్రమాణం ద్వారా గాని పంపించగలరు. మన కార్యాలయంలో కూడా లైఫ్ సర్టిఫికెట్లు తీయబడునని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈరోజు భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి. ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, టి శివప్రసాద్. గోర్స మురళీకృష్ణ. ఎస్ రాజబాబు. పంపన సత్యనారాయణ. నాళం సత్యనారాయణ. చుక్కా రాంబాబు. ఐలయ్య అక్కయ్య బి రాజు. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో కరెంటు సమస్యల కు చెక్ పెట్టనున్న అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 6/ అక్షరం న్యూస్ :**
భద్రాచలంలోని కొన్ని కాలనీలలో వేసవి కాలం వస్తే కరెంటు సమస్యలు తలెత్తేవి. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు వేసవి సమయంలో ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా వివిధ కాలనీలలో 28 కొత్త ట్రాన్స్ఫార్మర్లను సిద్ధం చేశారు. ఒక కోటి 50 లక్షల నిధులతో 28 ట్రాన్స్ఫార్మర్లను వివిధ కాలనీలలో ఏర్పాటు చేశారు..ఈరోజు 12 ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ ఉన్నత అధికారులు ఎస్ ఈ దామోదర్, డి ఈ జీవన్ కుమార్, ఏ ఈ రాజారావు తో పాటు విద్యుత్ లైన్ మెన్ లు, సిబ్బంది స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# సుజాతనగర్లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్....

## ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి..
## ఇంటర్మీడియట్ విద్య ఇక మండల కేంద్రంలోనే.
## హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు.



**భద్రాద్రి కొత్తగూడెం /సుజాతనగర్ / మార్చ్ 6 / అక్షరం న్యూస్ -:**
సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ పడింది. పదో తరగతి విద్య అనంతరం మండలంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు సుదూరంలోని కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లోని జూనియర్ కళాశాల్లో చేరి ఇబ్బందులు పడే పరిస్థితులు, ఆర్థికంగా నష్టపోతుండటంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కృషిని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, సంబంధిత మంత్రులు, ఇంటర్మీడియట్ విద్య అధికారులను సంప్రదించి వత్తిడి తేవడంతో కళాశాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల కళాశాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాలని ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ నుంచి ఉన్నత విద్య ప్రిన్సిపాల్ సెక్రటరీ లేక రాశారు. దేంతో ఎమ్మెల్యే కూనంనేని కృషి ఫలించినట్లైంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సుముఖత వ్యక్తం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.2

# దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా భవాని .



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 6 / అక్షరం**



లీగల్ న్యూస్ - : తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా బి. భవాని నియమితులయ్యారు. కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ నుండి గురువారం దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి భవాని బాధ్యతలు స్వీకరించారు. ఆమె 2014లో జూనియర్ సివిల్ జడ్జిగా కల్వకుర్తి కోర్టు, అచ్చంపేట ఇన్చార్జి జడ్జిగా,, రంగారెడ్డి జిల్లా కూకట్పల్లి ల లో పనిచేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను బహుకరించారు.

# వీ కే ఓ సి ప్రైవేటీకరణ ప్రయత్నాలను వ్యతిరేకించండి.

## 4వ రోజుకి చేరిన గుర్తింపు సంఘం పోరాటం.
## సెక్యూరిటీ, సివిల్ డిపార్టుమెంటులలో ఆందోళన.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 6/ అక్షరం న్యూస్ -:**
గురువారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని సివిల్ డిపార్టుమెంటు లో వీ కే ఓ సి ప్రైవేటీకరణ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసి సివిల్ ఏజీఎం రామకృష్ణ కు మెమొరాండం అందజేశారు. కొత్తగూడెం ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్ సందెబోయినా శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వట్టికొండ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ వీ కే ఓ సి నీ ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోమని అగ్రిమెంట్ ప్రకారం కచ్చితంగా సింగరేణి సంస్థ నే బొగ్గు తీసి సంస్థకి కార్మికులకి న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే కొత్త మైన్ లు రాక సింగరేణి సంస్థ పరిస్థితులు నానాటికీ దిగజారిపోతోంది అని చేతికి వచ్చిన వీ కే ఓ సి నీ సైతం ప్రైవేటు వారికి అప్పగిస్తే పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. యెట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ ను అడ్డుకునీ సంస్థను రక్షించుకునేందుకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి




కామ్రేడ్ వీరాస్వామి, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ గట్టయ్య, ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, సివిల్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి అప్పారావు, సివిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు సహకరించవద్దు

## భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 06 (అక్షరం న్యూస్)**
చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్టిగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చర్ల పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ అధికారులతో కలిసి భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ గురువారం చర్ల మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన బట్టిగూడెం, రామచంద్రాపురంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రెండు గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎవరూ సహకరించవద్దని గ్రామస్తులకు సూచించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. పరోక్షంగానైనా, ప్రత్యక్షంగానైనా నిషేధిత మావోయిస్టు పార్టీకి సహకరించిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్, చర్ల సిఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 06 (అక్షరం న్యూస్)**
ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ధరణి పెండింగ్ దరఖాస్తులపైన అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి జెడ్పి సీఈవో నాగలక్ష్మి, పిడి హౌసింగ్ శంకర్, ఆర్డీవో, తాహశీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు మరియు ఎంపీవోలతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలని, వచ్చిన దరఖాస్తులను మూడు జాబితాలుగా ఎల్ -1 ఎల్-2 మరియు ఎల్ -3 గా విభజించాలని ఆదేశించారు. పేదల్లో అత్యంత పేదలకు, దివ్యాంగులు మరియు ఏ ఆధారం లేని వారికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన వివరాలను ప్రతిరోజు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ కు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు . మార్చి 31లోగా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తిస్తుందని అయన అన్నారు. ప్రజల ప్రయోజనాలని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారుల ను ఆదేశించారు. తక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి మాడ్యూల్ లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ స్థాయిల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సత్వరమై పూర్తి చేయాలని అధికారంలో ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. వారం రోజుల్లో ధరణి మాడ్యూల్లో పెండింగ్ దరఖాస్తులన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 06 (అక్షరం న్యూస్)**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తక్షణమే విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.



# రైలు ప్రయాణ దాత ఎంపీ వంశీకృష్ణకు పాలాభిషేకం

**ఓదెల/పెద్దపల్లి మార్చి 06 (అక్షరం న్యూస్)**



ఓదెల మండలం ఓదెల రైల్వే స్టేషన్ ప్లాట్ఫారంపై గడ్డం వంశీ కృష్ణ వీరాభిమాని అల్లం సతీష్ ఆధ్వర్యంలో . రైల్వే ప్రయాణ దాత గడ్డం వంశీకృష్ణ కి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ , గత నాలుగు సంవత్సరాల క్రితం కరోనా టైం లో కాజీపేట టు అగ్ని ప్యాసింజర్ నిలిపివేయడం జరిగింది ఆ యొక్క నిలిపివేసిన పాసింజర్ ను పునర్నిర్మాణం కొరకు గడ్డం వివేక్ కొడుకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆద్వర్యం లో ఢిల్లీ పార్లమెంటు కార్యక్రమంలో రైల్వే శాఖ మంత్రివర్యులైన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని గత కొన్ని సంవత్సరాలుగా కోరగా గత గవర్నమెంట్ ,,

ఇప్పటి కేంద్ర గవర్నమెంట్ లీడర్లు గాని పట్టించుకోకపోవడం వలన ఇప్పుడు గడ్డం వంశీకృష్ణ చొరువతో ప్యాసింజర్ రైలు నడుపుతున్నారు అని అన్నారు, కావున మండల కోలనూరు పొత్కపల్లి ఓదెల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు,,, వంశీకృష్ణ ని ఈ ప్రాంత ప్రజలకు, వరంగల్ జమ్మికుంట హైదరాబాద్ పోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది ,,ఈ రైలు మార్గం నుండి నడిచే ట్రైన్స్ తిరుపతి ఎక్స్ప్రెస్,, కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ ఆపుదల చేయాలని కోరడం జరుగుతా ఉంది,, గత 15 16 ,,20 సంవత్సరాల క్రితం జనతా ఎక్స్ప్రెస్ ఓదెల రైల్వే స్టేషన్ లో ఓపెనింగ్ నుండి ఒక 10 సంవత్సరాలు నడిచింది కావున దయచేసి గడ్డం వంశీ గారు ఓదెల మల్లికార్జున స్వామి వారిని దృష్టిలో పెట్టుకొని ఓదెల మండలం,, జిల్లా పెద్దపల్లి గారు ప్రజల అందరికీ ఓదెల రైల్వే స్టేషన్లో జనతా ఎక్స్ప్రెస్ ఆపగలరని కోరుచున్నాము,,ఈ కార్యక్రమంలో అల్లం సతీష్,, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,, గుండేటి ఐలయ్య మాజీ చైర్మన్,,, పలకల సాగర్ రెడ్డి,, అల్గివెల్లి రవీందర్ రెడ్డి,, పలకల కరుణాకర్ రెడ్డి ,,శ్రీమంతుల సదానందం,,తూడి సమ్మయ్య ,,కృష్ణ ,,బత్తుల సతీష్ తూడి రాజయ్య,, ఆసరి రమేష్ మాటేటి సతీష్ గ్రామ ప్రజలు,, ప్రయాణీకులు బారీ ఎత్తున పాల్గొన్నారు,,,

# సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/ అక్షరం న్యూస్) మార్చి 06:**
ఈనెల 16వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో 800 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కొరకు విచ్చేస్తున్న నేపథ్యంలో మండలంలోని గోవర్ధనగిరి గ్రామం వద్ద నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి రఘునాథపల్లి మండలంలోని జాతీయ రహదారి అనుకోని ఉన్న గోవర్ధనగిరి గ్రామంలో స్థలపరిశీలన చేయడం జరిగింది. అయనతో పాటు జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ ఆర్డిఓ గోపిరామ్,ఘనపూర్ ఆర్డిఓ డివిఎస్ వెంకన్న,తహసిల్దార్ మహ మ్మద్ మోసిన్, స్టేషన్ ఘనాపూర్ ఏసిపి బీమ్ శర్మ,ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు, రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి,ఎస్సై దూదిమెట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శర రవేగంగా కోదాడ క్రాస్ రోడ్డు నుండి

## కరుణగిరి రోడ్డు డివైడర్ల మరమ్మత్తు పనులు..

**శ్రీ రామనవమిలోగా పూర్తి చేయాలి ..**

**ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడాలి ..**

**రోడ్డు ప్రమాదాల నివారణ కు చర్యలు తీసుకోవాలి..**

**ఆర్ అండ్ బి అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం..**

**ఖమ్మం0 స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)**



ఖమ్మం రూరల్ మండలంలోని కోదాడ క్రాస్ రోడ్డు నుండి కరుణగిరి రోడ్డు వరకు రోడ్డు, డివైడర్లు చాలా వరకు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మత్తు పనులను శ్రీరామనవమి లోపు పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మంత్రి తుమ్మల ఆదేశాల కనుగుణంగా రహదారులు, సర్కిళ్లు, డివైడర్ల రిపేర్ పనులు మొదలయ్యాయి. పూర్తయిన డివైడర్లు, సర్కిళ్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేలా, మొక్కలు నాటేలా, పెయిటింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎదులాపూర్ మున్సిపల్ కమిషనర్, ఖమ్మం కలెక్టర్ ను మంత్రి తుమ్మల ఆదేశించారు. అలాగే ఖమ్మం బ్యూటిఫికేషన్ మరియు ఎదులాపురం మున్సిపాలిటి బ్యూటిఫికేషన్ కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని హైదరాబాద్ సిటి బ్యుటిఫికేషన్ ఇంఛార్జి కృష్ణ, ఐఎఫ్ ఎస్ ని కోరడం జరిగింది. శ్రీ రామనవమి వరకు ఖమ్మం నుంచి భద్రాచలం వెళ్లే రోడ్డు మరియు ఖమ్మం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది, భక్తులకు మరియు వాహనదారులకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఆధునిక హంగులతో డివైడర్లను సుందరీకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

# ఎమ్మెల్సీల గెలుపు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 06:**
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను, రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొ %శీ%దిన ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ ఆధ్వ ర్యంలో బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి,స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు,పట్టబద్రులు భారతీయ జనతా పార్టీకి జై కొట్టి, అధికార కాంగ్రెస్ పార్టీపై తమ కున్న వ్యతిరేకతను చాటారని వారన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోకపోవడం ఆ పార్టీకి చెంపపెట్టని వారన్నారు. తెలంగా ణలో రాబోయే రోజుల్లో అధికా రంలో ఉండేది బిజెపి ప్రభుత్వ మేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం యాదవ్,బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కావటి ముత్యాలు యాదవ్ , వల్లాల ఉపేందర్,జిల్లా ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్ , బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోళ్ళ అఖిల్,ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు చెవ్వ రాజు,మల్కా పురం శ్రీకాంత్, ఉడుత రంజిత్, కొముర్రెల్లి,చందర్ నాయక్, వల్లాల శ్రీనివాస్,గణేష్,కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# ఏన్కూర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎఫ్ ఆర్ ఎస్, ఆపార్ , ఎఫ్ ఏ ల ఆన్లైన్ ,బేస్ లైన్ టెస్ట్, మిడ్ లైన్ టెస్ట్ ,పాఠ శా ల గ్రాంట్స్ తదితర అంశాలు ఉపాధ్యాయులతో మాట్లాడటం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాస్థాయి పెరిగేందుకు కృషి చేయాలని, విద్యార్థులు అందరూ రోజుకు బడికి వచ్చేలా చూడాలని, పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ సమావేశంలో చింతరాజు, వెంకటప్పయ్య, నాగేశ్వరరావు, దివ్య,మోతీలాల్, మాధవి ,హాతిరామ్ ,రాంబాబు, రామచంద్రు నరసింహా నాయక్, ప్రవీణ్ కుమార్ , ప్రేమానందం శ్రీనివాస్ ,సి ఆర్ పి కృష్ణ ప్రసాద్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం మాచర్ల భారతి..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)**
తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం నల్లమోతు మోహన్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని మాకు అధికారం ఇవ్వండి మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి నేటికీ 450 అయినా అమలు చేయట్లేదని అన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా, ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన ఫలితంగా తీవ్ర వ్యతిరేకతతో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆకర్షితులైన ప్రజలు అనుకూలంగా ఓట్లు వేసి అధికారాన్ని ఇచ్చారు రైతులకు రుణమాఫీ రైతు భరోసా రైతు బీమా మహిళలకు ఉచిత బస్సు గ్యాస్ కరెంటు రూపాయల మహాలక్ష్మి కింద 2500 పెన్షన్లు భూమిలేని పేద కుటుంబాలకు కుటుంబానికి సంవత్సరానికి 12000 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు తదితర ఆకర్షణీయమైన పథకాలతో అర్హులైన ప్రజలందరూ ఆశతో ఓట్లు వేసి అధికారాన్ని ఇచ్చారు. గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పథకాలను అమలు చేయని పక్షంలో పథకాలకు అర్హులైన ప్రజలందరిని సమీకరించి పోరాటాల నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు పులి కృష్ణయ్య సేలం పకీరమ్మ చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ ముచ్చింతల చెన్నయ్య షేక్ నన్నేసాహెబ్ పులి వెంకట నరసయ్య మేడి బిక్షం కట్టా దరగయ్య గండమాల ఆనందరావు కర్ల కంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర దశాబ్దాల పోరాట ఫలితమే

## సాగర్ ఆయకట్టు కు గోదావరి జలాలు ..

**సత్తుపల్లి, మధిర నియోజకవర్గ పరిధిలో సాగర్ ఆయకట్టు కు ప్రయోజనం ..**

**డిజైన్ లో లేకుండా సత్వర వినియోగం కోసం లింక్ కెనాల్ పూర్తి చేసి..**

**గోదావరి జలాలు తరలింపు కు కృషి చేసిన మంత్రి తుమ్మల, వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కృషి అభినందనీయం ..**

**ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కు పాలేరు అనుసంధానం సత్వరమే పూర్తి చేయాలి ..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)**
ఏన్కూరు:- ఖమ్మం జిల్లా రైతాంగం రెండున్నర దశాబ్దాల పోరాట ఫలితమే గోదావరి జలాలు సాగర్ ఆయకట్టు కు తరలింపు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం సీతారామ లింక్ కెనాల్ లో గోదావరి జలాలు ప్రవాహం ను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఇరవై ఐదు సంవత్సరాల క్రితం కృష్ణ బెసిన్ లో ఏర్పడిన నీటి సంక్షోభం, మరోవైపు కర్ణాటక ఆల్మట్టి ప్రాజెక్టు నిర్మాణం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయం కు గోదావరి జలాలు తరలింపు మాత్రమే సాగు నీరు అందించేందుకు అవకాశం ఉందని పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగాయి అన్నారు, ముఖ్యం గా మాజీ పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలు సాధన మహా ప్రస్థానం పాదయాత్ర దుమ్ముగూడెం ప్రాజెక్ట్ అవశ్యకత, అవసరం యావత్తు జిల్లా ప్రజలు గుర్తించారు అని అన్నారు. 2005 డిసెంబర్ 31 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసి 20 సంవత్సరాల పూర్తి అయ్యింది, 2016 లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు మరోసారి సీతారామ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు గత ప్రభుత్వ కాలం లో పూర్తి అయిన ప్రాజెక్టు పనులు అధారంగా గోదావరి జలాలు వినియోగం లోకి తీసుకువచ్చే ప్రయత్నం లో భాగంగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కృషి మేరకు ఏన్కూరు వద్ద సాగర్ కెనాల్ కు గోదావరి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ లింక్ చేసే సీతారామ లింక్ కెనాల్ మంజూరు చేసి పనులు పూర్తి స్థాయిలో కాకపోయినా ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న సాగునీటి సమస్యలు పరిష్కారం కోసం గోదావరి జలాలు బుధవారం రాత్రి సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలకు తరలించడం అభినందనీయం అన్నారు, సీతారామ లింక్ కెనాల్ తో సత్తుపల్లి, మధిర నియోజకవర్గ పరిధిలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న సాగు భూములు కు ఉపయోగం అన్నారు, కృష్ణ జలాలపై ఉభయ తెలుగు రాష్ట్రాలు మధ్య వివాదం నడుస్తున్న నేపథ్యంలో గోదావరి జలాలు పాలేరు రిజర్వాయర్ కు తరలింపు చేయాల్సి అవసరం ఎక్కువగా ఉంటుంది అన్నారు. ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కు పాలేరు అనుసంధానం మాత్రమే మార్గం అని పాలేరు రిజర్వాయర్ అనుసంధానం చేసే సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ సత్వరమే పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్స్ వైరా నియోజకవర్గ పరిధిలో కారేపల్లి, ఇల్లందు నియోజకవర్గ పరిధిలో కామేపల్లి తోపాటు ఇతర మండలాల్లో సాగు భూములకు సాగు నీరు అందించాలి అని కోరారు, ఏన్కూరు మండలంలో సాగు భూములకు సీతారామ లింక్ కెనాల్ ప్రారంభం నుంచి సైడ్ పంట కాలువలు నిర్మాణం చేయాలి అని డిమాండ్ చేశారు లింక్ కెనాల్ నిర్మాణం చేసి సాగు నీరు విడుదల చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కృషి కి అభినందనలు తెలియజేస్తున్నాం అదే సమయంలో పాలేరు రిజర్వాయర్ అనుసంధానం అలస్యం అయితే మంత్రి తుమ్మల తోపాటు జిల్లా మంత్రులు భాధ్యత వహించాల్సి ఉంటుంది అని అన్నారు . సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పాలేరు రిజర్వాయర్ అనుసంధానం చేసే వరకు ఆందోళన పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు దొంతి బోయిన నాగేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా లక్ష్మా, రైతు సంఘం మండల నాయకులు నండూరి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు వెల్పుల రాములు, మండల పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎస్ కె జానీ, వెంకటేశ్వరరావు, రాజు, బాబులాల్,

# బిజెపి అభ్యర్థుల విజయం పట్ల లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



బిజెపి కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చినమయిల్ గెలుపొందిన సందర్భంగా ,గోదావరిఖని కోర్టు సముదాయంలో ,బిజెపి లీగల్ సెల్ మరియు సంఘ వివిధ క్షేత్రాల న్యాయవాదులు ,మహిళా న్యాయవాదులు ,సంబరాలు జరుపుకోవడం జరిగింది. న్యాయవాదులందరి కి ,కోర్టు సిబ్బందికి, కోర్టు పోలీసువారికి, కక్షిదారులందరికీ ,స్వీట్ల పంపిణీ చేస్తూ , మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు గేటు ఆవరణలో బాణ సంచాలు పేలుస్తూ, మీడియాకి వాయిస్ ఇస్తూ ఈరోజు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి కరీంనగర్ అభ్యర్థిని అంజిరెడ్డి చిన్న మైల్ ని భారీ మెజారిటీతో గెలిపించినందుకు గాను, అందరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ,ఈరోజు పట్టభద్రులు టీచర్స్ మేధావులందరూ , కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చక మన రాష్ట్రంలో వారు ఇచ్చిన ఆరు హామీలు అరకొరగా నెరవేస్తూ, ఈ గత 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన వ్యవహార శైలి పట్టబద్రు లకు ,మేధావులకి నచ్చకపోవడం మూలాన ,బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన మైల్ కి, అలాగే టీచర్స్ అభ్యర్థి మల్క కొమురయ్య ని అత్యధిక భారీ మెజారిటీ తో మేధావులందరూ, పట్టబద్రులు, గెలిపించినారు. మేధావి లోకమంతా కూడా ఈరోజు బిజెపి వైపే చూస్తున్నది ,ప్రపంచ దేశాలు మన భారత ప్రధానీ భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ ని విశ్వ గురువుగా చూస్తూ ,అలాగే ప్రపంచంలోనే పెద్దన్నయ్యగా పిలవబడుతున్న మన నరేంద్ర మోడీ ని ,వారి నాయకత్వంలో ఆయన చేస్తున్న అభివృద్ధికి పట్టం కడుతూ, మేధావులందరూ బిజెపి పార్టీకి అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించినందుకు గాను ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. దేశ సమగ్రతకు తోడ్పడుతూ వీరంతా ఒకే దేశం, ఒకే ప్రజా , ఒకే చట్టం, కావాలని కోరుకుంటూ ఈరోజు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వరుసగా అంచలంచలుగా అన్ని రాష్ట్రాలు కైవసం చేసుకుంటూ వస్తున్న తరుణంలో, కేవలం దేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు రాష్ట్రాలు మినహా ఇతర కొన్ని రాష్ట్రాలు మినహా, మొత్తం బిజెపికి పట్టం కడుతూ, దేశము మొత్తం కాషాయం కావాలని కోరుకుంటున్నా ఈ తరుణంలో, భారతీయ జనతా పార్టీ తరఫున బిజెపి లీగల్ సెల్ పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ సీతకారి చంద్రశేఖర్ న్యాయవాది గోదావరిఖని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బలుమూరి అమరేందర్రావు ,అలాగే జిల్లా బిజెపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సిరిగా సంజయ్ కుమార్, హిందు వాహిని జిల్లా అధ్యక్షులు రాకం శ్రీధర్ ,గోదావరిఖని బార్ సభ్యులు అయినటువంటి బిజెపి లీగల్ సెల్ బాధ్యులు ఆరె మధు,కడారి సురేష్, ప్రవీణ్ కుమార్, సతీష్ రెడ్డి, పాత అశోక్, మచ్చ రామస్వామి, చుంచు తిరుపతి, రామకృష్ణ వెంకటేష్ , తిలక్,మహిళ న్యాయవాదులు ప్రసన్న అంజలి లావణ్య, మనీషా, సీనియర్ జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్నికలు ఏవైనా విజయం బిజేపి దే..!

### రామగుండం బిజేపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి...!





**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చ్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖనిలో బుధవారం రాత్రి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల సంద్యారాణి మాట్లాడుతూ, ఈ విజయం పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి గారి నాయకత్వంలో పట్టభద్రుల అభివృద్ధికి బిజెపి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ విజయోత్సాహాన్ని ప్రదర్శించారు. ప్రజలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ,మిట్టపల్లి సతీష్,కోడూరి రమేష్, క్యాతంవెంకటరమణ,పంగ రవి,మామిడి వీరేశం, తోట కుమారస్వామి, అందె రాజకుమార్,దాసరి ఉషాలు,మెరుగు శ్రీనివాస్ ,బూడిద రమేష్,జక్కుల ప్రవీణ్, కుర్ర రాజేందర్,అంకర్ భరత్, భాషబోయిన వాసు,గంగరాజు, మాదారబోయిన రాకేష్,సాయి పవన్,ఆకాష్ ,హర్ష,బియ్యల మహేందర్,భాస్కర్,జక్కుల పద్మ, అపర్ణ,గడ్డం శ్వేతప్రియ, పట్టభద్రులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి విజయంతో బీజేపీ శ్రేణుల సంబరాలు



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 06(అక్షరం న్యూస్ )**

భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో కరీంనగర్- నిజామాబాద్- మెదక్- అదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికలలో చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల హుస్నాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలిపిన పట్ట బద్రులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో హుస్నాబాద్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి మండల మాజీ అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్ జిల్లా ఓబీసీ మాజీ అధ్యక్షులు బొమ్మగాని సతీష్ మాజీ ఎంపిటిసి బాణాల జయలక్ష్మి పట్టణ ప్రధాన కార్యదర్శి తగరపు లక్ష్మణ్ అనంతస్వామి పోలవేణి శ్రీనివాస్ బాలగోని మల్లేష్ బొమ్మ గాని జగన్నాథం నార్లపురం సత్యం భూతగడ్డపు బాలరాజు కొలిపాక కిరణ్ గుగులోతు రాములు నమిలికొండ శ్రీనివాస్ నర్మెట శ్రీరామ్ బొల్లి సుధాకర్ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా

# సింగరేణి సేవా సమితి సభ్యులకు ఆరోగ్య పరి రక్షణకు ఉచిత వైద్య పరిక్షలు



**జ్యోతి నగర్ ఎన్ టి పి స మార్చ్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు 2025ను పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా-1లోని సేవా సమితి సభ్యులు మరియు శిక్షకులకు గురువారం ఆర్జీ. 1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత సూచనా మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ ఏరియా ఆసుపత్రి విభాగం ద్వారా వైద్య పరిక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరిక్షలు సాదారణ జబ్బులు, రక్త నమున పరిక్షలు, గర్భాకోశ వ్యాధులు, మధుమేహం, బీపీ, యొక్క లక్షణాలు, దుష్ప్రభావాలు మరియు నివారణ చర్యల గురించి వైద్య పరిక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ తెలియజేస్తూ సాదారణ జబ్బులు, బి.పి, మధుమేహం ఉన్నవారు మందులు క్రమం తప్పకుండా వాడుతూ నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. మధుమేహం వచ్చే అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉంటాయి మరియు మధుమేహ వ్యాధి లక్షణాలు గురించి వివరించడం జరిగినది. సాదారణంగా దీర్ఘకాలిక సమస్యల గురించి వివరించడం జరిగింది. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించాలి అని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం ద్వారా మధుమేహ వ్యాధిని నివారించవచ్చు అని నివారణ-నియంత్రణ కు సంబందించిన వివిధ మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎసియంవో కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్స్, సినురి, విష్ణుమూర్తి, , సాహితి, మరియు స్టాఫ్ నర్స్ లు ప్రమీల,అనురాధ, తెరిస్సా, ప్రతిభ మరయు 30 చేకప్ చేసుకొన్నారు.

## జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం

### - అధ్యక్ష, కార్యదర్శులు గా నిశాంత్, మహేందర్

**పెద్దపల్లి టౌన్ మార్చి 06 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం కమిటీ ని గురువారం పెద్దకాల్వల క్యాంపు లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులు గా డి. నిశాంత్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, అసోసియేట్ అధ్యక్షులు గా కృష్ణ, ఉమాపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా శరత్, భాను ప్రసాద్, సాగర్ రావు, శ్రవణ్, నరేష్, మసీయొద్దీన్, జాయింట్ సెక్రటరీ లుగా తిరుపతి, మౌనిక, అంజలి, సత్యనారాయణ రెడ్డి, సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రాజ్ కుమార్, కోశాధికారి గా మారుతి, ప్రచార కార్యదర్శి గా సోనియా, కల్చరల్ కార్యదర్శి గా లలిత, ఈసీ మెంబెర్ లుగా జుహిబ్, కిరణ్ కుమార్, రవి, సతీష్, టి. రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలకు గాను తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సందిలా బలరాం, అసోసియేట్ అధ్యక్షులు శ్రవణ్, టిఎన్ జి వో జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్బంగా నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా లతో సత్కరించారు

## రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను సత్కరించిన గుర్తింపు యూనియన్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎన్టిపిసి చీఫ్ జనరల్ మేనేజర్ చంద్రకుమార్ సమంత కు ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ గా పదోన్నతి లభించడం పట్ల ఐఎన్టీయూసీ అనుబంధ గుర్తింపు యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో బుధవారం ఈడినీ శాలువాలతో సత్కరించారు. ఆయనకు సెంట్రల్ ఎల్బీసీ మెంబర్ బాపర్ సలీం పాషా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ గుర్తింపు యూనియన్ కార్యదర్శి రాజేశ్వర్ బండారి కనకయ్య రమేష్ మహబూబ్ అలీ ఖాన్ శ్రీకాంత్ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు. కార్మికుల పెండింగ్ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరార


# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ప్రతి కుటుంబానికి ధీమా

### - బాధిత కుటుంబానికి శ్రీరామ్ చెక్కు అందజేసిన ఏటీఎం అట్లా సురేష్

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 06(అక్షరం న్యూస్ )**



శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థికభద్రత కల్పిస్తూ ధీమాగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్, అన్నారు ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన గ్యానవెణ శ్రీనివాస్ ఒక సంవత్సరం క్రిందట శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో హరిపురం తాజా మాజీ సర్పంచ్ మధు యాదవ్ ఏజెంట్ ద్వారా 65 వేల రూపాయల పాలసీ చేయించారు ఇటీవల కాలంలో రోడ్డు యాక్సిడెంట్లో ప్రమాదవశాస్తు మృతి చెందాడు ఈ సందర్భంగా గ్యానవేణ శ్రీనివాస్ మరణం యాక్సిడెంట్ క్లైమ్ కింద శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా 15 రోజుల వ్యవధిలోనే 22 లక్షల రూపాయలు ఏక మొత్తంలో ఇచ్చి అదే విధంగా నావిని అయిన శ్రీనివాస్ భార్య గ్యానవెన భూమక్కకు ప్రతినెల తొమ్మిది వేల రూపాయలు పెన్షన్ రూపంలో 239 వరకు 172 నెలలు అంటే 14 సంవత్సరాలు ప్రతి నెల పెన్షన్ అదేవిధంగా మొత్తం టోటల్ పెన్షన్ తోటి సహా కుటుంబానికి 37 లక్షలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధుల చేతుల మీదుగా కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఏజీఎం అట్లా సురేష్ మరియు కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోకుండా మృతిచెందితే ఆ కుటుంబం వీధిన పడకుండా లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థికంగా కాపాడుతుందన్నారు. పాలసీ కట్టిన వ్యక్తులకు ప్రమాదము జరగకుండా ఉంటే కట్టిన డబ్బులకు వడ్డీ, బోనస్ కలిపి వస్తాయని వెల్లడించారు. ప్రతి వ్యక్తి జీవిత బీమా పాలసీ చేయించుకుంటే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీ ఆపదలో ఉన్నప్పుడు కొండంత అండగా నిలుస్తుందన్నారు. జీవిత బీమా తీసుకున్న వ్యక్తి అనివార్య కారణాలవల్ల ఆయన మృతి చెందితే మృతి చెందిన వ్యక్తిని తీసుకురాలేక పోవచ్చు కానీ ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇన్సూరెన్స్ ద్వారానే లభిస్తుందన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతి కుటుంబానికి కొండంత అండని అన్నారు ఈ సందర్భంగా కొందరు గ్రామస్తులు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును అందజేసి కుటుంబానికి ఎంతో భరోసా కల్పించిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ యాజమాన్యానికి అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. అదేవిధంగా మృతుడి. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మా కుటుంబానికి ఎంతో అండగా ఉండి మాకు కొండంత భరోసా కల్పించిన యాజమాన్యానికి అదే విధంగా ఏజెంట్ మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు మా కుటుంబాన్ని ఆపదలో ఆదుకున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. . ఈ కార్యక్రమంలో ఏటీఎం అట్ల సురేష్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి శ్రీరామ్ డెవలప్మెంట్ అధికారి మాజీ ఎంపీపీ. బాలాజీ రావు కర్రె కుమారస్వామి ఎర్రవెల్లి రామారావు ఓజ్జ. శ్రీనివాస్ మినుపాల సాగర్ రావు మహమ్మద్ షబ్బీర్ సుమలత ఆర్ ఎం సతీష్ బ్రాంచ్ మేనేజర్ గుర్రం శివ అనిల్ పిట్టల శివ హరీష్ మహేందర్ బాల రామారావు గడ్డం మహిపాల్ రెడ్డి వర్దినేని సంపత్ రావు శీలం శంకర్ బైరి రవి గౌడ్ జంగా శ్రీనివాస్ భాస్కరరావు జనార్ధన్ రెడ్డి గుగపాల్గొన్నారు నాయక్ నరసయ్య వేణు రావు దయాకర్ చింతం వెంకటస్వామి దాసరి అనిల్ తరిగొప్పుల శ్రీనివాస్ ఇల్లందు శ్రీనివాస్ మార్క రవికుమార్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

### ... అధ్యక్షులుగా మోత్కూరి శ్రీనివాస్,

### .... ప్రధాన కార్యదర్శిగా కొడారి మల్లేష్

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 6 అక్షరం న్యూస్**



మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం గురువారం ఫ్రెండ్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ లో జరిగింది. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షునిగా మోతుకూరి శ్రీనివాస్ (సాక్షి) ఉపాధ్యక్షులుగా జబ్బర్ ఖాన్ (ఆంధ్రప్రభ) బొల్లవరం విజయానందరావు (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా కొడారి మల్లేష్ యాదవ్ (విజయ క్రాంతి) సహాయ కార్యదర్శులు గా మాదరబోయిన కిషన్ (దిశ) మాటేటి కుమార్ (జనం సాక్షి) కోశాధికారిగా గడిపెల్లి అజయ్ (సర్కార్) కార్యవర్గ సభ్యులుగా మత్స్య శివప్రసాద్ (ఈనాడు రూరల్) గువ్వల రమేష్ (వార్త రూరల్) వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (మనం) శ్రీనివాస్ గౌడ్ (సూర్య వెలుగు) కాటా వినయ్ గౌడ్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, సామాజిక స్పృహతో ఇజాలు లేని నిజాలకు ప్రాధాన్యం ఇస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతుందని అన్నారు. సభ్యుల కు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ముందుండి పనిచేస్తుందని అన్నారు. మంథని డివిజన్ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు అనధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.

# క్లిష్టమైన సర్జరీ విజయవంతం

### .... పెద్దపల్లి వైద్య బృందం ఘనత - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందనలు




**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి - 06 అక్షరం న్యూస్**

సిజెరియను సెక్షన్ సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని లిజిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలో నిండిన గర్భిణీ, ఆమె కు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో ఈరోజు సిజీరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ అనసూయ ,డాక్టర్ రామం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేకంగా అభినందించారు. దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్ మరియు డాక్టర్ సుస్మిత, సీనియర్ డాక్టర్లు, ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి లో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# టిఆర్ఎస్(డి) జిల్లాధ్యక్షుడిగా ఆనంద్ బాబు నియామకం




**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 06 అక్షరం న్యూస్**

తెలంగాణా రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నియామక పత్రం అందించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, టిఆర్ఎస్(డి) పార్టీని బలోపేతం చేయడం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని అనుబంధ కమిటీలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, కొత్తగా ఆవిర్భవించిన రాజకీయ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు దొంగహామీలు ఇచ్చి గద్దెనెక్కిందన్న ఆయన, హామీలు అమలు చేయలేక ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. హామీల అమలు కోసం ప్రజల పక్షాన ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రమేష్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం ఇంచార్జి ఎదురు నర్సింగ్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన పిపిఐడి పార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకరివెంకటస్వామి.



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 06(అక్షరం న్యూస్ )**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని నల్లరాల వాడకు చెందిన జనగామ నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగ వారి కుటుంబాన్ని గురువారం పిపిఐడి పార్టీ ( పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా )రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతునూరిసత్యనారాయణ మరియు జిల్లా అధ్యక్షుడు సుంకరివెంకటస్వామి మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పి పి ఐ డి పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సుంకర వెంకటస్వామి మాట్లాడుతూ తాను గతంలో తనకు తోచిన విధంగా సమాజ సేవ చేశానని ఇక ముందు కూడా చేస్తానని పట్టణంలోని ఇకముందు ఎవరికైనా తోచిన విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతునూరు సత్యనారాయణ,నాయకులు సూరంపల్లి రంగయ్య, నెహ్రూ బాలయ్య,పెసర తిరుపతి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు నోటు బుక్కులు, పెన్నులు అందజేత

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 06 అక్షరం న్యూస్:**



ప్రముఖ అర్చకులు డాక్టర్ సముద్రాల విజయసారథి దంపతులు విద్యార్థిని విద్యార్థులకు గురువారం పెన్నులు మరియు నోటబుక్స్ అందజేశారు. రామగిరి మండలం పన్నూరులో నూతన భవనంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలోని సుమారు 205 మంది పేద విద్యార్థినిలు చదువుచున్నారు. ఈమధ్య సందర్శించిన భద్రకాళి ఆలయ అర్చకులు డాక్టర్ సముద్రాల విజయ సారథి మాధవి దంపతులు విద్యార్థులందరు మంచి జ్ఞానం సంపాదించి పరీక్షల్లో అత్యుత్తమ గ్రేడులు సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షిస్తు సెంటినరీ కాలనీలోని భద్రకాళి ఆలయంలో పూజ చేసిన బుక్కులు, పెన్నులను, అమ్మవారికి నైవేద్యంగా పెట్టిన స్వీటు అందజేశారు. ప్రతి విద్యార్థికి హైస్కూల్ దశలో నేర్చుకున్న క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో నిలపెడుతుందని, అమ్మవారి ఆశీస్సులతో అందరు ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా అందరిని దీవించుతూ నోటుబుక్కులు, పెన్నులు, స్వీటు అందజేశారు. విద్యార్థులందరికీ సౌకర్యాలతో పాటు మంచి చదువు నేర్పుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. మరో 14 రోజులలో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి దాయక సందేశాన్నిస్తూ 10 గ్రేడ్ సాధించేవరకు కష్టపడి చదవాలని కోరారు. వారికి అన్ని విధాలకు సహాయపడుతు, మంచి చదువు నేర్పుతున్న ఉపాధ్యాయులందరినీ శాలువాలతో సన్మానించి, అమ్మవారి ప్రసాదంగా పెట్టిన పండ్లు అందజేశారు. పాఠశాలలో సహాయకులుగా పనిచేస్తున్న వారందరికీ అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. పాఠశాల ఇన్చార్జి మంజుల మాట్లాడుతూ పిల్లలకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చి వారిలో చదువుపై మరింత శ్రద్ధ కలిగేలా కార్యక్రమం నిర్వహించినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు కృతజ్ఞతలు తెలిపారు.

# రామగిరి మండలంలో ఘనంగా బీజేపీ విజయోత్సవ సంబరాలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 06 అక్షరం న్యూస్:**



తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు ఎమ్మెల్సీ సీట్లను బిజెపి గెలవడంతో రామగిరి మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయానికి సహకరించిన మరియు ధర్మం వైపు నిలిచిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఓటర్లందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది బిజెపి కార్యకర్తల విజయమేనని అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని, ఢిల్లీయే కాదు ఇప్పుడు గల్లి గల్లి లో బిజెపి విస్తరిస్తుందని చెప్పడానికి ఈ విజయమే ఒక నిదర్శనం అని ఆయన అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా అధిక సంఖ్యలో బిజెపి అభ్యర్థులే గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని తెలంగాణ ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు మహిళా నాయకురాలు రొడ్డ వరలక్ష్మి మరియు నాయకులు కొత్త కమలాకర్, చిదురాల శివ,కందుల రమేష్, గసిరెడ్డి నాగరాజు, నాంసాని మహేష్, ఇరుగురాళ్ల సంపత్, కన్నూరి మోహన్, సాయిరాం మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు ఆటల పోటీలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 06 అక్షరం న్యూస్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సభ్యులకు, కాలనీ మహిళలకు గురువారంనాడు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని యోగా కేంద్రం నందు నిర్వహించిన క్విజ్ మరియు ఆటల పోటీలను రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పలు రంగాలలో మహిళలను ప్రోత్సహించడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, సంక్షేమాధికారి ప్రీతి, సేవా కార్యదర్శి మల్లీశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, నిర్వాహకులు మహేందర్, సుధాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి పూట దొంగతనాలు

### ..... ఎవరు లేని ఇంట్లో దూరి చోరీలు

### ..,.. ఘరానా దొంగను అరెస్ట్ చేసిన పెద్దపల్లి పోలీసులు

### .... రూ.2.5 లక్షల నగదు, 149 గ్రాముల బంగారం స్వాధీనం

### ... మీడియా సమావేశంలో వెల్లడించిన ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 6 అక్షరం న్యూస్**



అతడు గత 20 సంవత్సరాలుగా పగటి పూట వరుస దొంగతనాలకు పాల్పడతున్నాడు. గ్రామాలను కేంద్రంగా చేసుకొని ఇంటిలో ఎవరు లేని సమయంలో తాలబగులు పట్టి ఇంట్లోకి దూరి బీరువాలు పగలగొట్టి అందులో ఉన్న నగదు బంగారాన్ని ఎత్తుకెళ్లడం అతని దొంగతనాల ప్రత్యేకత. ఇప్పటికీ పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చిన కూడా మళ్లీ అదే విధంగా దొంగతనాలకు పాల్పడడం పోలీసులకు కొరకరాని కోయగా మారాడు. ఇలా వరుస పగటి పూట గ్రామాలలో తాళం వేసివున్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న బోరిగం సంపత్ అనే దొంగను కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం సాయంత్రం చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ దొంగతనానికి సంబంధించి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏడు గంటలకు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గజ్జి కృష్ణ యాదవ్ వివరాలు వెల్లడించారు. పగటి పూట దొంగతనాలు పాల్పడుతున్న మలహర్రావు మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోరిగం సంపత్ 35 ను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. అతని నుండి 2,25,000 వేల నగదు,149 గ్రాముల బంగారం, బైక్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్టు ఏసిపి వివరించారు. దొంగను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ తో పాటు పోలీస్ సిబ్బందిన ఆయన అభినందించి రివార్డు కూడా అందజేశారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలుపు.. నాయకుల సంబరాలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 6 అక్షరం న్యూస్ :**

భారతీయ జనతా పార్టీ గెలుపుతో మండలంలోని నాయకులు సంబరాలు జరిపారు తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి మరియు మల్కా కొమురయ్య విజయం సాధించినదుకు మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి స్వీట్ పంచి శుభాకాంక్షలు తెలిపారు ఈ విజయానికి ఉపాధ్యాయులు పట్టభద్రులు ఓటు వేసి విజయాన్ని అందించినందుకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు కార్యకర్తలు నిరంతరం కష్టపడి డబ్బులు లేకుండా భోజనం కూడ శివాలయం లోనీ అన్నదానం లో భోజనం చేసి శాయ శక్తుల కష్టపడినా వారికీ శిరస్సు వంచి ధన్యవాదములు తెలియజేశారు ప్రధాన మంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు కూడా ఆకార్షితులు అవుతున్నారని మన తెలంగాణను అభివృద్ధి పదంలో నడపాలన్నదే మోదీ ద్వేయమని రాబోయే ఎన్నికలలో బిజెపికి పట్టం కట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, గూడెపు జనార్ధన్ రెడ్డి, ఉప్పుల కుమార్,దిలీప్, శ్రీధర్,కృష్ణ, శ్రీనివాస్, కిషన్, రమేష్,చెంద్రమౌళి, బాలు, తిరుపతి, శివ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎఫ్ సి ఎల్ సమ్మెలో కార్మికులు పాల్గొనడం లేదు



యూనియన్ నాయకుడిచ్చిన పిలుపును ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు వ్యతిరేకిస్తూ ఈ యొక్క టోకెన్ సమ్మెలో కార్మికులు ఎవరు పాల్గొనడం లేదనీ ఆర్ఫ్సి ఎఫ్ సి ఎల్ కాంటాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు నెల కంటి రాము తెలిపారు. రామగుండం శాసనసభ్యులు ఆర్ ఎఫ్ ఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆర్ఎస్ఎల్ కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు వారి పట్ల పూర్తి విశ్వాసం ఉంది ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులందరికీ గతంలో ఇదే నాయకుడు మా కార్మికులను పేరు చెప్పి మమ్మల్ని దోచుకున్నాడనీ అందుకే సమ్మెలో పాల్గొనడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇదే కార్మిక నాయకుడు ఇదే కాంట్రాక్టుల వద్ద నెల నెల జీతం తీసుకున్న వ్యక్తి గతంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే కోరుగంటి చందర్ వద్ద కార్మిక సమస్యలు పరిష్కరిస్తానని మమ్మల్ని అడ్డం పెట్టుకొని లక్షలాది రూపాయలు దోచుకున్నాడు ఈరోజు కార్మికులంతా గౌరవ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ వెంట ఉన్నారు అంబటి నరేష్ అనే వ్యక్తి యొక్క స్వలాభం కోసం ఉనికిని చాటుకోవడం కోసం ప్రతిపక్షాలతో కుమ్మకై ఆడుతున్న నాటకాలు కార్మికులు గుర్తిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఈ నాయకుని నమ్ముకొని కార్మికులంతా మోసపోయారని, ఈ వ్యక్తి ఇచ్చినటువంటి టోకెన్ సమ్మెను ఇక్కడి కార్మికులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు పరిగణలోకి తీసుకోవడం లేదు కార్మికుల పక్షాన కార్మిక సమస్యల పైన అవగాహన ఉన్నటువంటి వ్యక్తి గౌరవ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ పై పూర్తి విశ్వాసంతో ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులంతా ఉన్నారు అని ఆయన తెలిపారు.

**సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో శ్రీ లక్ష్మీనృసింహుడు భక్తజనుల పూజలు అందుకుంటున్నాడు. గురువారం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.**





**యాదాద్రి: - (అక్షరంన్యూస్)**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 6వ రోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. రాత్రి సింహ వాహనంపై నరసింహుడు ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో లక్ష్మీనృసింహుడు భక్తజనుల పూజలు అందుకుంటున్నాడు.

'ఢిల్లీ'ని మించి జగన్ అవినీతి.. కాగా దివ్యాలంకారాలతో చేతిలో పిల్లన గ్రోవితో తన లీలామృత మృధుమధుర గానంతో సమ్మోహన పరుస్తూ ఏకశిఖరవాసుడు మురళీకృష్ణుడిగా భక్తజనులకు దర్శనమిచ్చారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన బుధవారం స్వామివారు శ్రీకృష్ణ అలంకరణలో ప్రత్యేక సేవలు అందుకున్నారు. జగత్తులో మంచిని రక్షించి.. చెడును చెండాడి, చేసేది ఎవరైనా, చేయించేది నేనే అంటూ లోక జనులందరికీ జ్ఞానసంపదలు ప్రసాదించిన శ్రీ కృష్ణుడి అలంకరణలో నారసింహుడిని భక్తులు దర్శించి తరించారు. పల్లకిలో మంగళవాయిద్యాల నడుమ తిరువీధుల్లో ఊరేగించారు. ఉత్సవాలు ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాందూరి వెంకటాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీనకుమార్‌శర్మ, జూశెట్టి క్రిష్ణ, గజ్వేల్లి రమేషబాబు, రఘు, పర్యవేక్షకులు నాగుల మహేషగౌడ్, ధీరావత రామారావునాయక్, రాజనబాబు, వాసం వెంకటేశ్వర్లు, దాసోజు నరేష్, రాకేషరెడ్డి, ముద్దసాని నరేష్, వేముల వెంకటేశ, ఉద్యోగ పాల్గొన్నారు.

పొన్న వాహనంపై చిలిపికృష్ణుడి చిద్విలాసం.. భక్తపారాయణుడు జగద్రక్షకుడు శ్రీ మహావిష్ణువు లోకకల్యాణం కోసం అవతరించిన అవతార రూపాల్లో లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో దివ్య వాహన సేవలు అందుకుంటున్నారు. బుధవారం రాత్రి స్వామి వారు పొన్నవాహన సేవపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్త జనులకు దర్శనమిచ్చారు. పొన్న చెట్టు నీడలో చిలిపి కృష్ణుడు చేసిన రాసలీలా వైభవాలు భాగవతంలో పేర్కొన్న రీతిలో వాహన సేవ ఆహ్లాదకరంగా నిర్వహించారు. పొన్నవృక్షంపై వాసుదేవ స్వరూపమని సకల భక్తులకు ఆశ్రయం కలిగించే వాహన సేవలో స్వామిని భక్తులు దర్శించుకున్నారు.

## పులి సంచారం అంటూ వార్తలు.. నిర్ధారించని అధికారులు



**జయశంకర్ భూపాలపల్లి:** వామ్మో.. పులి సంచరిస్తోందంటూ జిల్లాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఎక్కడిదో వీడియో తెలియదుకానీ సోషల్ మీడియాలో మాత్రం వైరల్ అవుతోంది. గోరుగత్తుపల్లి శివారులోని బొక్కిచెరువు సమీపంలో చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు జోరుందుకున్నాయి. మొక్కజొన్న చేను వద్ద చిరుత పులి తిరుగుతున్న వీడియోను ఓ మహిళ రికార్డు చేసిందంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం పులి పాదముద్రలు గుర్తించాకే క్లారిటీ ఇస్తామని చెబుతున్నారు. స్థానికులు మాత్రం చిరుత పులి వార్తలపై ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా చిరుత సంచారం వార్త జిల్లాలో తీవ్రం భయాందోళనకు గురిచేస్తోంది. అయితే జిల్లాలో గత 15 రోజులుగా పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే ఓ చోట కనిపించిందంటూ అటవీ అధికారులకు సమాచారం అందడం, వారు అక్కడకు చేరుకుని పాదముద్రలు గుర్తించే లోగా వేరే ప్రదేశానికి వెళ్లిపోవడం జరుగుతూ వస్తోంది. గత పది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది జిల్లాలో. ఈ క్రమంలో గోరుగత్తుపల్లికి సంబంధించిన ఓ వీడియో మాత్రం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్‌గా మారింది. ఆ గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు ఈ వీడియోను చిత్రీకరించినట్లు చెబుతున్నారు. మొక్కజొన్న చేను గట్టుపై నుంచి చిరుత వెళ్తున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. అయితే ఈ వీడియోను చూసిన అటవీ శాఖ అధికారులు మాత్రం.. పులి సంచారాన్ని ఇంకా ధృవీకరించలేదు. ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ పులి పాదముద్రలు గుర్తించాకే నిర్ధారిస్తామని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. అయితే వీడియో తమ ఊరిదే అని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు కన్ఫామ్ చేస్తున్నప్పటికీ అటవీ శాఖ అధికారులు మాత్రం నిర్ధారించడం లేదు. గత మూడు వారాలుగా ఈ ప్రాంతంలో పులి సంచరిస్తోంది. భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ్‌పూర్, కాటారం అటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తూ.. వరంగల్ జిల్లా నల్లబెల్లి, మహబూబాబాద్ జిల్లా గంగారం వరకు వెళ్లి అదే పులి తిరిగి వస్తోందన్నది అక్కడి వారు చెబుతున్నారు. పులి సంచారంపై స్థానికులు మాత్రం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో పులి సంచారం ఉంది, అటువైపు వెళ్లవద్దని డప్పు చాటింపు వేయిస్తున్నారు. అలాగే అడవిలోకి వెళ్లే రైతులు, పశు వులకాపర్లు జాగ్రత్తగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

## తాగునీటితో బైక్ క్లీనింగ్.. వ్యక్తికి జరిమానా



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించిన ఘటన జూబ్లీహిల్స్‌లో బుధవారం చోటుచేసుకుంది. వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్(%జీబఎశ్రీఅ ష్ట్రఅశ్రీశ్రీం%) ప్రధాన రహదారిపై వెళ్తుండగా రోడ్డు నంబర్ 78లో నీరు లీకేజీ అవుతున్నట్లు గమనించాడు. స్థానిక జీఎం హరిశంకర్‌ను పరిశీలించాలని ఆదేశించారు. దీంతో ఆయన మేనేజర్‌తో కలిసి అక్కడికి వెళ్లి చూడగా ఓ వ్యక్తి వాటర్‌బోర్డు సరఫరా చేసే నీటితో బైక్‌ను కడుగుతున్నాడు. ఈ విషయాన్ని ఎండీకి వివరించగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడికి నోటీసు అందించి రూ.వెయ్యి జరిమానా విధించారు. తాగునీటి కోసం ఉద్దేశించిన రక్షిత నీటిని వాహనాలను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్, ఇళ్ల పరిసరాలను కడగడానికి వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## టాస్క్ సంస్థకు నీతి ఆయోగ్ ప్రశంసలు ..

### మా కృషికి గుర్తింపు దక్కిందన్న కేటీఆర్

EDUCATION EMPLOYABILITY ENTREPRENEURSHIP
TASK
TELANGANA ACADEMY FOR SKILL AND KNOWLEDGE



**హైదరాబాద్ - (అక్షరంన్యూస్)**

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)కు నీతి ఆయోగ్ ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంలో నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మా ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. సోషల్ మీడియాలో నీతి ఆయోగ్ నివేదిక గురించి ప్రస్తావిస్తూ, టాస్క్ ద్వారా తెలంగాణ యువత, విద్యార్థులకు కలిగిన ప్రయోజనాలను గుర్తు చేశారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో టాస్క్‌ను ప్రారంభించి, అనేక విజయాలు సాధించిందని కేటీఆర్ తెలిపారు. ముఖ్యంగా, టాస్క్ ద్వారా పారిశ్రామిక వర్గాలు, విద్యారంగం, ప్రభుత్వాలను కలుపుతూ, నాణ్యమైన మానవ వనరుల తయారీకి, శిక్షణకు టాస్క్ ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. టాస్క్ సాధించిన విజయాలను నీతి ఆయోగ్ తన నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించడం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ యువత కోసం స్కిల్లింగ్ రంగంలో చేసిన సేవకు దక్కిన గుర్తింపని ఆయన అభివర్ణించారు. గత పది సంవత్సరాలలో టాస్క్ సంస్థ అనేక గొప్ప విజయాలు సాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యంగా 761 కాలేజీల్లోని విద్యార్థులకు శిక్షణ ఇచ్చిందని, 9.84 లక్షల మంది విద్యార్థులకు, 18,650 మంది ఫ్యాకల్టీకి శిక్షణ అందించిందని ఆయన గుర్తు చేశారు. సుమారు 80 పారిశ్రామిక సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుని, 35 వేల మందికి పైగా విద్యార్థులు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిందని కేటీఆర్ తెలియజేశారు. నైపుణ్యవంతమైన తెలంగాణను ఏర్పాటు చేసే దిశగా టాస్క్ సంస్థ ఆవిర్భావం, దాని పనితీరు ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు.నీతి ఆయోగ్ ప్రశంసలు.. నీతి ఆయోగ్ తన నివేదికలో టాస్క్ యొక్క పనితీరును గొప్పగా ప్రశంసించింది. స్కిల్లింగ్ రంగంలో అందరికీ అవకాశాలు అందేలా, విద్యార్థులకు ఉద్యోగాలు అందేలా, నైపుణ్యం కల్పించేలా టాస్క్ గొప్పగా పని చేసిందని నివేదికలో తెలియజేసింది. ముఖ్యంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి టాస్క్ సంస్థ ద్వారా ఎంతగానో లబ్ధి చేకూరిందని పేర్కొంది. పారిశ్రామిక వర్గాల అవసరాలకు అనుగుణంగా టాస్క్ ఇచ్చిన శిక్షణ వల్ల విద్యార్థులు, యువత ఉపాధి అవకాశాలను సులభంగా పొందగలిగారని, టాస్క్ యొక్క పనితీరును నీతి ఆయోగ్ అభినందించింది.

## ఇదే మీకు చివరి హెచ్చరిక..

## హమాస్‌కు ట్రంప్ వార్నింగ్

బందీల విడుదలకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హమాస్ గ్రూప్‌కు మరోసారి మాస్ వార్నింగ్



ఇచ్చారు. తమ చెరలో ఉన్న మిగిలిన బందీలను వెంటనే విడుదల చేయాలన్నారు. లేదంటే హమాస్ అంతు చేస్తానంటూ వార్నింగ్ ఇచ్చారు. ఇదే తన చివరి హెచ్చరిక అని పేర్కొన్నారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 'మీ చెరలో ఉన్న బందీలందరినీ వెంటనే విడుదల చేయండి. అలాగే మీరు హత్య చేసిన వ్యక్తుల మృతదేహాలను తిరిగి అప్పగించండి. లేదంటే మీ అంతు చూస్తా. అందుకు ఇజ్రాయెల్‌కు కావాల్సిన ప్రతిదాన్ని పంపుతాను. నేను చెప్పింది చేయకుంటే.. ఒక్క హమాస్ సభ్యుడు కూడా మిగలడు. మీ చెరలో బందీలుగా ఉండి ఇటీవల విడుదలైన వారిని నేను కలిశాను. ఇదే మీకు చివరి హెచ్చరిక. గాజా ప్రజల కోసం అందమైన భవిష్యత్తు వేచి చూస్తోంది. మీరు ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టండి' అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హమాస్‌కు ట్రంప్ ఇలా సీరియస్ వార్నింగ్ ఇవ్వడం ఇదేమీ మొదటిసారి కాదు. గతేడాది డిసెంబర్‌లో కూడా తీవ్రంగా హెచ్చరించారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టకముందే హమాస్ ఉగ్రవాద సంస్థ చెరలో ఉన్న బందీలను విడిచిపెట్టాలని అల్టిమేటం జారీ చేశారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాను అమెరికా అధ్యక్షుడిగా 2025 జనవరి 20న బాధ్యతలు స్వీకరిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. ఈలోపు బందీలను విడుదల చేయాలని తేల్చి చెప్పారు. లేదంటూ నరకం చూస్తారని, గతంలో ఎన్నడూ చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు. ఆ తర్వాత కూడా పలుమార్లు ఇలా హమాస్‌కు డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు.

## జైశంకర్ లండన్ పర్యటనలో భద్రతా వైఫల్యం..

### కేంద్ర మంత్రిపై దాడికి ఖలిస్థానీల యత్నం



భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఆయనపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నించడం కలకలం రేపుతోంది. కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కలకలం సృష్టించారు. వెంటనే అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు.కాగా, జై శంకర్ ఈనెల 4న యూకే పర్యటకు వెళ్లిన విషయం తెలిసిందే. ఐదు రోజుల పర్యటనలో భాగంగా 9వ తేదీ వరకూ అక్కడే ఉండనున్నారు. ఈ నేపథ్యంలో పలు సమావేశాలకు హాజరవుతున్నారు. బుధవారం రాత్రి లండన్‌లోని ఛాథమ్ హౌస్‌లో నిర్వహించిన అధికారిక సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో కొందరు ఖలిస్థానీ అనుకూల వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఖలిస్థానీ జెండాలను ప్రదర్శిస్తూ భారత్, కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ గుంపులోని ఓ వ్యక్తి భారత జెండాను చేత పట్టి మంత్రి కారుకు అత్యంత సమీపంలోకి దూసుకొచ్చాడు. జాతీయ జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. కారువైపు దూసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## అయినా అదే తీరు..

### మంత్రి మందలించినా మారని గాంధీ ఆస్పత్రి వైద్యులు




**హైదరాబాద్ - (అక్షరంన్యూస్)**

గాంధీ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆలస్యంగా వచ్చే డాక్టర్లు, ప్రొఫెసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా బుధవారం కూడా ఆస్పత్రిలో అదే పరిస్థితి కనిపించింది. ఓపీలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్లు, విభాగాధిపతుల తీరు మారలేదు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఓపీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగాలని నిబంధనలు ఉన్నాయి. కానీ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఓపీలో కనిపించకపోవడంతో రోగులు పీజీ వైద్యులకు చూపించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.గైనిక్, కార్డియో, మెడిసిన్, జనరల్ ఓపీలో బుధవారం ప్రొఫెసర్లు కనిపించలేదు. స్వయానా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినా, వైద్యులు మారకపోవడం చర్చనీయాంశంగా మారింది. బయోమెట్రిక్ విధానాన్ని కూడా వైద్యులు సరిగా ఉపయోగించడం లేదు. కొందరు వైద్యులు ప్రైవేట్ ఆస్పత్రి పనులు చూసుకుని తమకు ఖాళీ దొరికినప్పుడు గాంధీ ఆస్పత్రికి వస్తున్నారు. ఆయా విభాగాల అధిపతులు చాంబర్లకే పరిమితమవుతున్నారు.

## బీసీ విద్యార్థులకు మహర్దశ...



**• మంత్రి తుమ్మల కృషితో బీసీ హాస్టల్ భవనాలు..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)

ఖమ్మంలో 3 భవనాలకు సర్కారు గ్రీన్ సిగ్నల్స్ఒక్కో భవన నిర్మాణానికి రూ .3 కోట్లు చొప్పున రూ. 9 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వుల్నుఆధునిక హంగులతో సరికొత్త భవనాల నిర్మాణన్నసంక్షోభం నుంచి "సంక్షేమం" దిశగా బీసీ హాస్టల్స్నుత్వరలో శంకుస్థాపన చేయనున్న మంత్రి తుమ్మల్నబీసీ విద్యార్థుల ప్రగతి బాటకు మంత్రి "తుమ్మల" శ్రీకారంఖమ్మం జిల్లాలో బీసీ విద్యార్థులకు మహర్దశ పట్టనుంది. శిధిలావస్థలో ఉన్న బిసి వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో నూతన భవనాల మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఖమ్మంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలను మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో భవనానికి రూ. 3 కోట్ల చొప్పున మొత్తం మూడు భవనాలకు రూ. 9 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు నెం. 50, తేదిః 05.03.2025 జారీ చేసింది. ఒక్కో భవనాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించనున్నారు.మంత్రి తుమ్మల... అభివృద్ధి మంత్రం...మంత్రి తుమ్మల పేరు వింటేనే అభివృద్ధికి చిరునామాగా మారిపోయింది. తుమ్మల అంటే అభివృద్ధి,

## పాల్వంచలో గురువారం జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్నరాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)

పాల్వంచలో గురువారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, అభినందనలు తెలిపారు. పాత పాల్వంచ నివాసి, ధర్మరాజుల చుక్కయ్య మనుమరాలు, ధర్మరాజుల ప్రదీప్ కుమార్, ప్రమీల ల కుమార్తె హరివల్లభి అన్నప్రాసన మహోత్సవంలో కొత్వాల పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. స్థానిక బొల్లోరిగూడెం నివాసి మాలోత్ లాలీ మనుమరాలు, మాలోత్ విజయ్ కుమార్తె జ్యోతిర్మయి ఓణీల అలంకరణ, మనుమడు కీర్తన్ పంచెకట్టు వేడుకల్లో కొత్వాల పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు సందు ప్రభాకర్, గంధం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) యువజన నాయకులు సంక్రాంతి సతీష్ మృతి

**నివాళులు అర్పించిన సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామం సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు, యువజన నాయకులు సంక్రాంతి సతీష్ గురువారం అకాల మరణం చెందారు. మరణ సమాచారం తెలుసుకున్న సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు సంక్రాంతి మధుసూదనరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి, పులమాలలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాంపూడి రోశయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్ళపల్లి కృష్ణ, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, తోట నాగేశ్వరరావు, మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు, ఎస్ఆర్ ఠాగూర్ విద్యా సంస్థల చైర్మన్ సంక్రాంతి రవికుమార్, మల్లెంపాటి రామారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తమరావు, సంక్రాంతి చంద్రశేఖర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, కట్టా రాంబాబు, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, చింతనిప్పు ప్రసాద్, బంధు వులు స్నేహితులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## వెదురుగట్ట లో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



చొప్పదండి/ కరీంనగర్, మార్చి 06 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో ప్రతి యేడు లాగా ఈయేడు కూడా శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభం అయినాయి. ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 15 వరకు అంగ రంగ వైభవంగా జరుగనున్నాయి . ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు . శ్రీ క్రోధి నామ సంవత్సర పాల్గుణ శు: సప్తమి 6 వ తేది గురువారం నుండి అధ్యయన ఉత్సవముతో ప్రారంభించి పాల్గుణ బ: పాడ్యమి ఈ నెల 15 వ తేదీ శనివారం వరకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు జరుగనున్నాయి. 6 వ తేదీ గురువారం సాయంత్రం 7 గంటలకుఅధ్యాయనోత్సవము (తోళ్లక్కం) తో ప్రారంభ%శీ% ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ 7 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు,సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ. 8 వ తేదీ శనివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము, (శాత్తుమర) పరమపదోత్సవము తీర్థ ప్రసాద వితరణ. 9 వ తేదీ ఆదివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సేవా కాలము తీర్థప్రసాద వితరణ సాయంత్రం 7 గంటల లకు శ్రీ స్వామి వారి ఎదురుకోలు. తదనంతరము తీర్థప్రసాద వితరణ.10 వ తేదీ సోమవారం రోజున ఉదయం విష్వక్సేనారాధన,11-35లకు ధ్వజారొహణ,అంకురారోపణ,సాయంత్రం 4 గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం మరియు సాయంత్రం 7 గంటలకు అగ్నిప్రతిష్ట, స్థాలిపాకం హెూమము,బలిహారణ, తీర్థప్రసాద వితరణ.11 వ తేదీ మంగళవారం రోజున ఉదయం 8గంటల నుండి సేవాకాలము, నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ.12 వ తేదీ బుధవారం రోజున ఉదయం 8 గంటలకు నుండి సేవాకాలము, నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ.13 వ తేదీ గురువారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ సాయంత్రం 4 గంటల నుండి పులిగుట్ట రామస్వామి వద్దకు "శకటోత్సవము" (బండ్ల తిరుగుట) రాత్రి బలిహరణ, తీర్థప్రసాద వితరణ.14 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 7-00గ0??లకు దీపాలంకరణ,నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ.15 వ తేదీ శనివారం రోజున ఉదయం 6 గంటల నుండిసేవాకాలము,పారాయణము,రథహెూమము,రథబలి,రథోత్సవము,మధ్యాహన్నం 2 గంటల నుండి శేషహెూమము ,మహాపూర్ణాహుతి, బలిహరణం, తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 7 గంటల నుండి ద్వాదశారాధన,పుష్పయాగం,(నాకబలి),సప్తహవరణము,గ్రామబలి,ఏకాంతసేవా,తీర్దప్రసాద వితరణ.పండిత సన్మానం తదితర కార్యకమం తో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

## తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి

**బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**



చొప్పదండి/ కరీంనగర్,మార్చి 06( అక్షరం న్యూస్ )

తెలంగాణలో బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందని అందుకు నిదర్శనం తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగితే రెండు ఎమ్మెల్సీలను బిజెపి కైవసం చేసుకొని 12 జిల్లాల్లో బిజెపి మరింత బలపడిందని అన్నారు.

ఈ సందర్భంగా బుధవారం రోజున వెలువడిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి ఘన విజయం సాధించడంతో బిజెపి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు.

రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా.. మేధావులు మొదలుకుని అన్ని వర్గాలు, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారని, రాష్ట్రంలో అధికారపార్టీ ఎన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా, తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల బీజేపీ గెలవడం, మరోచోట ఉపాధ్యాయ సంఘం విజయం సాధించడం, కాంగ్రెస్ పార్టీ 14 నెలల పాలన పట్ల పెరుగుతున్న అసహనానికి, బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఈ ఫలితాలే ఒక ఉదాహరణ అని, ఈ ఎన్నికల్లో విజ్ఞులేనటువంటి మేదావులు, పట్టభద్రుల చాలా ఆలోచనాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకొని ఎంతోమంది డబ్బు మూటలతో ముందుకు వచ్చిన వారికి దీటైన సమాధానం ఇచ్చినటుంటి మేధావులకు, పట్టభద్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని ప్రశాంత్ ,మంచి కట్ల మల్లేష్ ,గుండేటి శివశంకర్ ,జిట్టా కుమార్ ,అనూకారీ సాయి,చల్ల అనుష్,గంగు సంపత్,వడ్లూరి సుధాకర్,కోటేష్,తాడూరి శివ,గంగారాం,అర్ధవేలి శీను ,కోటగిరి ప్రశాంత్ ,హరీష్,పవన్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కృషి వల్లనే లారీ యజమానులకు ఉపాధి లభిస్తుంది

**పాలాభిషేకం చేసిన లారీ యజమానులు**



జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చ్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గల టిప్పర్, లైన్ లారీలకు స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కృషివలనె క్రమ పద్ధతిలో లోడింగ్ జరిగి ఉపాధి లభిస్తుందని లారీ యజమానుల సంఘం నాయకులు రాజశేఖర్ కందూరి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం ఎన్ టి పి సి లో ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ చిత్రపటానికి టిప్పర్ లైన్ లారీ యజమానులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, లైన్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి లారీ అసోసియేషన్ కు చెందిన వారిని రాజకీయ వివాదాల్లోకి లాగుతున్నారని దయచేసి లారీల కుటుంబ సభ్యుల తో రాజకీయాలు చేయవద్దని కోరారు. స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ టిప్పర్ లైన్ లారీ సంఘాలకు గౌరవాధ్యక్షులుగా ఉండి తమకు సేవలందిస్తున్నారని అన్నారు. నెల రోజులు సరిపడా లోడింగ్ లేక అనేకమంది లారీలు అమ్ముకున్నారని గుర్తు చేశారు. ఎంతోమంది అప్పుల పాలయ్యారని అలాంటి స్థితిలో ఎమ్మెల్యే తమను ఎంతో ఆదుకున్నాడని వారు తెలిపారు. సింగరేణిలో బొగ్గు లోడింగ్, ఆర్ఎఫ్సిఎల్ లో యూరియా లోడింగ్ లతోపాటు బూడిద రవాణాకు లోడింగ్ అవకాశం కల్పిస్తూ లారీ యజమానులకు మోటార్ వర్కర్స్ లకు ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు, గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న ఎవరు కూడా తమ సమస్యలను పట్టించుకోలేదని సింగరేణి ప్రాజెక్టు వద్ద బొగ్గు లోడింగ్ నిలిపివేస్తే సంవత్సర కాలం పాటు ఏ ఒక్క నాయకుడు కూడా వచ్చి పట్టించుకోలేదని అన్నారు, అప్పుడు కూడా కాంగ్రెస్ నేతగా రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ జోక్యం చేసుకొని లారీ యజమానులకు తగిన న్యాయం చేశారని అన్నారు. అంతేకాక అప్పుడు జరిగిన బూడిద లోడింగ్ లో ఒక్కో లోడింగ్ కు ఎనిమిది వేల నుండి12 వేల రూపాయల వరకు తీసుకున్నారని అన్నారు, ఇప్పుడు ఉచిత బూడిద లోడింగ్ తో పాటు, చిన్న పెద్ద లారీలు తేడా లేకుండా 4 వేల రూపాయలకే లోడింగ్ చేస్తూ అన్ని ఖర్చులు భరించుకుంటున్నారని అన్నారు కొందరు గిట్టని నాయకులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు జి దామోదర్ రెడ్డి తానే రమేష్ సంతోష్ రావు ఇసంపల్లి రవి పలువురు పాల్గొన్నారు.

## ఆపదమిత్ర వాలింటీర్లకు జిల్లా కలెక్టర్, ఖమ్మం ఆధ్వర్యంలో శిక్షణా..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)

మహిళాప్రాంగణం, టేకులపల్లి, ఖమ్మం నందు ఆపదమిత్ర వాలింటీర్లకు శ్రీయుత జిల్లా కలెక్టర్, ఖమ్మం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో వరదలు, ముంపులు మరియు పెనుప్రమాదాలు ఎవైనా సంభవించినప్పుడు ఆపదలో ఆదుకోవడానికి ఆపదమిత్రలుగా తీసుకోవటం జరిగినది. శిక్షణాకార్యక్రమంను శ్రీయుత జిల్లా కలెక్టర్, ఖమ్మం ఆదేశానుసారం నిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్,

పోలీస్, ఫిషరీష్ మరియు విపత్కర సమయాలలో ఆదుకొనే సంబదిత లైన్ డిపార్ట్మెంట్లు వారి ,వారి శిక్షణ కార్యక్రమాలను వాలింటీర్లకు చెప్పటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఖమ్మం , జాయింట్ డైరక్టర్, యానిమల్ హజ్బండరి ఖమ్మం , జిల్లా ప్రణాళికాధికారి, ఖమ్మం , మిషన్ భగీరథ అధికారి మొదలగు జిల్లా అధికారులు హాజరు అవ్వడం జరిగిందని తెలిపారు.

## తల్లాడలో షార్ట్ సర్క్యూట్ తో పరుపులు ఫ్యాక్టరీ దగ్ధం ...

**సుమారు కోటి. 30 లక్షల విలువ మేర ఆస్తి నష్టం.**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ మార్చి 6 (అక్షరంన్యూస్)

షార్ట్ సర్క్యూట్ తో పరుపులు ఫ్యాక్టరీ పూర్తిగా దగ్ధం మయి సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయల మేర విలువగల ఆస్తి నష్టం జరిగింది.ఈ సంఘటన తల్లాడ మండలంలోని మల్లవరం రోడ్డులో గల కనకదుర్గమ్మ దేవాలయం సమీపంలో గురువారం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.తల్లాడ మండలానికి చెందిన వస్త్రం మద్దిరామయ్య కి చెందిన పరుపులు ఫ్యాక్టరీలో సుమారు మధ్యాహ్నం 3గంటల సమయంలో విద్యుత్ వైర్లు తెగి ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించి ఫ్యాక్టరీలో మంటల చెలరేగి పార్టీలో ఉన్న సరుకంతా అదేవిధంగా ఒక వ్యాన్ కూడా పూర్తిగా దగ్ధమై పోయింది ఇది గమనించిన స్థానికులు ట్యాంకర్ల సహాయంతో నీరు తరలించి మంటలు అదుపు చేయడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న సత్తుపల్లి,ఖమ్మం ప్రాంతాల నుండి అగ్గిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు పూర్తిగా అదుపు చేశారు.ఈ ఘటనలో పరుపుల తయారీ మిషనరీ, సామాగ్రి మరియు ముడి సామాగ్రి పూర్తిగా కాలిపోయాయని ఒక కోటి 30 లక్షలు మేరకు ఆస్తి నష్టం జరిగినట్టు ఎస్సై కొండలరావు తెలిపారు.

## నేడు ఎన్టీపీసీలో 63 మంది ఉద్యోగులకు గోల్డ్ కాయిన్ ల పంపిణీ

జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చ్ 6 పెద్దపల్లి జిల్లా అక్షర

మహారత్న హెూదా కలిగిన ఎన్ టి పి సి ప్రాజెక్టులో పనిచేసి 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగలకు లాంగ్ సర్వీస్ అవార్డు తో పాటు 10 గ్రాముల బంగారు నాణెం అందజేస్తున్నట్లు స్థానిక యాజమాన్యం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ఉదయం నుండి ఎన్టిపిసి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఈడీ ఆడిటోరియంలో లాంగ్ సర్వీస్ అవార్డుకు ఎంపికైన 63 మంది ఉద్యోగులకు అవార్డుతో పాటు బంగారు నాణేము తీసుకోవాలని యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది.

ఎన్ టి పి సి సంస్థ లో 25 సంవత్సరాల తో పాటు 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగులందరినీ గుర్తించి లాంగ్ సర్వీస్ అవార్డును అందజేసే కార్యక్రమం దాదాపు 20 సంవత్సరాలుగా కొనసాగుతోంది. , ఇదే క్రమంలో రామగుండం ప్రాజెక్టులో 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 63 మంది ఉద్యోగులను గుర్తించి లాంగ్ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేసింది, కాగా గతంలో లాంగ్ సర్వీస్ అవార్డులను కుటుంబ సభ్యులతో ఆహ్వానించి ఘనంగా నిర్వహించేది ఎన్టిపిసి సంస్థ చేపడుతున్న పొదుపు చర్యలో భాగంగా ఈసారి సాదాసీదాగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఒక్కో ఉద్యోగి ఈ డి ఆడిటోరియంకు వచ్చి గోల్డ్ కాయిన్ తీసుకువెళ్లాల్సిందిగా కోరింది.

# బీసీ విద్యార్థుల ప్రగతి బాటకు మంత్రి "తుమ్మల" శ్రీకారం..








- బీసీ విద్యార్థులకు మహర్దశ...
- మంత్రి తుమ్మల కృషితో బీసీ హాస్టల్ భవనాలు
- ఖమ్మంలో 3 భవనాలకు సర్కారు గ్రీన్ సిగ్నల్..
- ఒక్కో భవన నిర్మాణానికి రూ .3 కోట్లు చొప్పున.. రూ. 9 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు..
- ఆధునిక హంగులతో సరికొత్త భవనాల నిర్మాణం..
- సంక్షోభం నుంచి "సంక్షేమం" దిశగా బీసీ హాస్టల్స్
- త్వరలో శంకుస్థాపన చేయనున్న మంత్రి తుమ్మల

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో బీసీ విద్యార్థులకు మహర్దశ పట్టనుంది. శిథిలావస్థలో ఉన్న బిసి వెల్ఫేర్ హా స్టల్స్ స్థానంలో నూతన భవనాల మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఖమ్మంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలను మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో భవనానికి రూ. 3 కోట్ల చొప్పున మొత్తం మూడు భవనాలకు రూ. 9 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు నెం. 50, తేది: 05.03.2025 జారీ చేసింది. ఒక్కో భవనాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించనున్నారు.

### మంత్రి తుమ్మల... అభివృద్ధి మంత్రం...

మంత్రి తుమ్మల పేరు వింటేనే అభివృద్ధికి చిరునామాగా మారిపోయింది. తుమ్మల అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే తుమ్మల నానుడిగా మారిపోయింది. ఎక్కడ అభివృద్ధి అవసరం ఉంటే అక్కడ తుమ్మల ఉంటారని గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర చెబుతోంది. ఖమ్మం నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ఎనలేనిది. హాస్టల్స్ శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు విద్యార్థుల అవస్థలను గమనించిన మంత్రి నూతన భవనాలకు ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు ఖమ్మం నియోజకవర్గంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. తొమ్మిది కోట్ల వ్యయంతో ఈ మూడు భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### ఒక్కో భవనానికి రూ.3 కోట్లు...

ఖమ్మం నియోజకవర్గంలో అత్యాధునిక హంగులతో నిర్మించనున్న బీసీ వెల్ఫేర్ భవనాలకు ప్రభుత్వం 9 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఒక్కో భవనానికి రూ. మూడు కోట్ల చొప్పున మంజూరయ్యాయి. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయ పాలెంలో బిసి బాయ్స్ హాస్టల్స్, ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ లో గల బీసీ బాయ్స్ హాస్టల్-1, ఖమ్మం నగరంలోని జహీర్ పురాలోని బీసీ బాయ్స్ హాస్టల్-2 కు నూతన భవనాలు మంజూరయ్యాయి. ఈ మూడు భవనాలను ఆధునిక హంగులతో సరికొత్త సాంకేతిక పద్ధతులతో నిర్మించనున్నారు. వీటి నిర్మాణానికి మంత్రి తుమ్మల త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. నూతన భవనాల నిర్మాణంతో బీసీ విద్యార్థులకు కష్టాలు తీరనున్నాయి. ఇప్పటికే నూతన మెనూ తో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సాంకేతిక హంగులతో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీటి నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు చేస్తున్నారు. బీసీ విద్యార్థుల అభ్యున్నతికి ప్రగతి బాటలు వేసేలా మంత్రి "తుమ్మల"కృషి చేయనున్నారు.

# మాదిగల ఆత్మ గౌరవ డప్పుల మహా ప్రదర్శన

- రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలి.
- మాదిగలకు మంత్రి వర్గంలో 2 స్థానాలు కల్పించాలి.
- SC వర్గీకరణ 3 గ్రూపులు గా కాకుండా నాలుగు (%ాబదీజ%) గ్రూపులు గా కేటాయించాలి.



వరంగల్ జిల్లా /సంగెం మండలం /అక్షరం న్యూస్ : స్థానిక సంగెం మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్ ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో డప్పులతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి %వీక్షా% సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా %వీక్షా,మీక్షా% రాష్ట్ర నాయకులు ,వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, %వీక్షా% రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ, %వీక్షా% వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల వేసి ప్రదర్శన చేసి అనంతరం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై డాక్టర్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోటు పాట్లని సవరించి ఈ రాష్ట్రంలో 15 లక్షలు ఉన్న మాల సామాజిక వర్గానికి 5% కేటాయిస్తే 32 లక్షల కు పైగా జనాభా ఉన్న మాదిగలకు 11% కేటాయించాల్సిన అవసరం ఉన్నది అంతేగాక ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా కేటాయించడం వల్ల %ాజ% లలో ఉండే కింది స్థాయి కులాలకు సామాజిక న్యాయం జరగలేదు అందుకని వర్గీకరణను నాలుగు (%ాబదీజ%) గ్రూపులుగా కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగలకు రెండు స్థానాలు కల్పించి సామాజిక న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు జరగబోయే క్యాబినెట్ సమావేశాల్లో ఇట్టి ప్రతిపాదనలను అమలు అయ్యే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో...%వీక్షా% సంగెం మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు మాదిగ, %వీక్షా% సీనియర్ నాయకులు గుండేటి లవ కుమార్, మెట్టుపల్లి ఏలియా, మాజీ %వీూజ% మెట్టుపల్లి మల్లయ్య, గుండేటి లక్ష్మీనారాయణ, బొజ్జ సురేష్ చిర్ర గణేష్ మాదిగ, %వీక్షా% రంగంపేట గ్రామ అధ్యక్షులు ఇమ్మడి అఖిల్ మాదిగ,కొల్పూనూరి రవీందర్, రవిరాజు, చిర్ర కృష్ణ మాదిగ,శివాజీ మాదిగ,రాకేష్ మాదిగ, పోషాలు,రమేష్, చిర్ర అఖిల్ మాదిగ,కట్టయ్య,సురేష్,లడ్డు,మరియు తదితరులు పాల్గొన్నారు

# కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు....







- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ
- కామన్ సర్వీస్ సెంటర్ వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (అక్షరంన్యూస్)

కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు అందుతాయని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ వర్క్ షాప్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ అభివృద్ధి గ్రామ స్థాయిలో తీసుకుని వెళ్లేందుకు, గ్రామాలలో డిజిటల్ సేవలు మెరుగుపరచడానికి, ఆర్థిక ప్రగతి ఈ గవర్నెన్స్ అందించేందుకు కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలోని 10 జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ కార్యక్రమం అమలు చేస్తుండగా, మన ఖమ్మం జిల్లా ఇందులో ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.ఖమ్మంలోని 589 గ్రామ పంచాయతీ లలో ఇప్పటికే 434 కామన్ సర్వీస్ సెంటర్ లు ఏర్పాటు చేసి డిజిటల్ సేవలు అందిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో మిగిలిన 155 గ్రామాలలో సైతం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళా సంఘాలచే కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, 68 మంది స్వశక్తి మహిళా సంఘాలను గుర్తించామని, మిగిలిన సెంటర్లకు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎల్డిఎం, ఆర్డీవో సన్యాసయ్య మాట్లాడుతూలి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 155 గ్రామాలలో కామన్ సర్వీస్ సెంటర్లను మహిళలకు కేటాయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మహిళా శక్తి క్రింద స్త్రీ టీ బ్రాండ్ ఏర్పాటు చేసి మంచి విజయం సాధించామని తెలిపారు.ఎస్.బి.ఐ %డ% హెడ్ జిఎస్ డా. విఘ్నేష్ స్వర్ణ మోహన్ మాట్లాడుతూ,లి ప్రజలకు సహాయార్థంగా ఉండేందుకు కామన్ సర్వీస్ సెంటర్ పని చేస్తుందని, కామన్ సర్వీస్ సెంటర్లలో రెండు కంప్యూటర్లు ఉండాలని, దివ్యాంగులు సైతం వినియోగించుకునేలా ర్యాంప్ ఏర్పాటు చేయాలని, ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలు తెలిసేలా బోర్డు పెట్టాలని అన్నారు. ప్రభుత్వ, బ్యాంకింగ్, ఆధార్ సేవలు, ఇతర పౌర సేవలను కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా అందే సేవలు కామన్ సర్వీస్ సెంటర్ నుంచి కూడా అందేలా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.

కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా రుణాలు మంజూరు చేస్తే బ్యాంకులో నుంచి కమీషన్ లభిస్తుందని, కామన్ సర్వీస్ సెంటర్ నుంచి బీమా, కరెంట్ బిల్లులు, ఇతర బిల్లుల చెల్లింపులు, పాన్ కార్డు, పాస్ పోర్ట్ దరఖాస్తు, క్రెడిట్ కార్డు, బస్సు, రైల్, విమాన టికెట్ల బుకింగ్ వంటి వివిధ రకాల సేవలు అందించడంలో మంచి కమీషన్ లభిస్తుందని అన్నారు. ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలపై ఫిర్యాదుల నమోదుకు కూడా కామన్ సర్వీస్ సెంటర్ వినియోగించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఎస్బిఐ ఆర్ఎం లింగస్వామి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, సి.ఎస్.సి. రాష్ట్ర హెడ్ కె. సునీల్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాపర్ వైర్ దొంగతనం చేసిన యువకులను పట్టుకున్న పోలీసులు



చొప్పదండి /కరీంనగర్,మార్చి 06 (అక్షరం న్యూస్ )

చొప్పదండికి లోని శ్రీరామ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాపు యొక్క గోదాంలో ఉన్న కాపర్ వైర్ ని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేశారని షాపు యజమాని బద్దం వెంకటరెడ్డి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న క్రమంలో గురువారం రోజు చొప్పదండి నందు వెహికల్ చెకింగ్ చేస్తున్న సమయంలో బస్టాండ్ దగ్గర ఇద్దరు వ్యక్తులు ఒక పెద్ద సంచి తో అనుమానాస్పదంగా కనిపించగా వారిని విచారించాలని వారి దగ్గరికి వెళ్లగా వారు పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో పట్టుకోవడం జరిగిందని,వారి పేర్లు తెలుసుకునగా గోగులకొండ మహేష్, కదారి అభిషేక్ గా గుర్తించడం జరిగిందని,వారి వద్ద ఉన్న సంచిలో చూడగా రాగి తీగ ఉన్నది,ఇది ఏంటని విచారించగా వారు ఫిబ్రవరి 25 వ తేదీన సుమారు రాత్రి రెండు గంటల ప్రాంతంలో గోగులకొండ మహేష్,రామ్ టెక్ శివప్రసాద్, కదారి అభిషేక్లు స్నేహితులు వీరు ముగ్గురు ఈజీ మనీ కొరకు, సులభం గా డబ్బు పొందాలని, దొంగతనాలకు అలవాటు పడిన గోగులకొండ మహేష్ శివప్రసాదులు ఇదివరకు వేములవాడలో బైక్ దొంగతనం చేసి జైలుకు వెళ్లి వచ్చినారని,కదారి అభిషేక్ గంజాయి విక్రయిస్తూ చొప్పదండి పోలీస్ వారికి దొరికి జైలుకు వెళ్ళినాడని,వీరు ముగ్గురు కలిసి శ్రీరామ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాప్ నందు కాపర్ వైర్ దొంగతనం చేసి చొప్పదండి కి చెందిన గుండేటి హరీష్ సహాయంతో చింతల ప్రసాద్ అనే వ్యక్తికి రాగి సుమారు 100 కిలోలు అమ్మినారు. ఈ రాగి అమ్మగా వచ్చిన 35000 నుండి మహేష్ 20000 తీసుకొని మిగతావి శివ అభిషేక్,హరీష్ లు తీసుకున్నారు.20 వేల నుండి మహేష్ ఫోన్ కొన్నాడని, విచారణలో భాగంగా వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమంలో గోగులకొండ మహేష్,కదారి అభిషేక్ లు దొరికినారు మహేష్ వద్ద నుంచి 50 కిలోల కాపర్ వైరు,ఒక ఐక్యూ మొబైల్ ఫోన్ సీజ్ చేస్తూ వారిని రిమాండ్ గురించి మేజిస్ట్రేట్ ముందు ప్రొడ్యూస్ చేయడం జరిగిందని చొప్పదండి పోలీసులు తెలిపారు.

# టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

**యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ తేజావత్ శ్రీనివాస్ .**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 6/ అక్షరం న్యూస్ -: టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుకు ఎమ్మెల్సీ ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ తేజావత్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలను ఆదుకుంటు, ప్రజలకు కార్యకర్తలకు అండగా ఉంటూ తన ట్రస్ట్ ద్వారా ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించిన నాగా సీతారాములుకు కాంగ్రెస్ పార్టీ జరిపిన సర్వే అనుకూలంగా ఉన్నప్పటికీ కొన్ని సమీకరణల వల్ల ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ లు ఇవ్వకుండా త్వరలో సముచిత స్థానం ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నాగా సీతారాములుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్న విషయాన్ని చాటి చెప్పాలన్నారు.


# చిత్రోదయం

## శ్రీలీలకు ఆఫర్ల మీద ఆఫర్లు..



శ్రీలీల ప్రధానంగా తెలుగు, కన్నడ సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తుంది. ఆమె 2017లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. 2019 కన్నడ కిస్‌తో పాటు తెలుగులో పెళ్లి సందడి, ధమాకా వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది. తెలుగు ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది ఈ బ్యూటీ. తర్వాత తెలుగు వరుస సినిమాలు చేస్తు బిజీగా ఉన్న ఈ వయ్యారి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం రండి.. 14 జూన్ 2001న డెట్రాయిట్ లోని మిచిగాన్ లో ఒక తెలుగు కుటుంబంలో జన్మించింది శ్రీలీల. బెంగుళూరులో పెరిగింది. ఆమె తల్లి స్వర్ణలత బెంగళూరులో గైనకాలజిస్ట్. స్వర్ణలత పారిశ్రామికవేత్త సూరపనేని శుభాకరరావుతో విడిపోయిన తర్వాత స్వర్ణలతకు లీల జన్మించింది. తన చిన్నతనంలోనే 5 ఏళ్ల వయసులో భరతనాట్యంలో శిక్షణ ప్రారంభించింది. ఆమె డాక్టర్ కావాలని కోరికతో 2022లో ఆమె చివరి పూర్తి చేసింది ఈ వయ్యారి. 2017లో చిత్రాంగద అనే తెలుగు హారర్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ సినిమలో ప్రధాన పాత్రలో కనిపించిన సింధు తోలాని చిన్నప్పటి పాత్రలో నటించింది . తర్వాత కిస్ అనే కన్నడ చిత్రంతో తొలిసారి కథానాయకిగా కనిపించింది. 2021లో పెళ్లి సందడి సినిమాతో కథానాయకిగా తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది. ఇందులో ఈమె నటనకి సైమా వైదికపై మోస్ట్ ప్రామిసింగ్ న్యూకమర్ అవార్డు అందుకుంది. తర్వాత ధమాకా చిత్రంలో హీరోయిన్ గా నటించి బ్లాక్ బ్లాక్ బస్టర్ అందుకుంది. దీనికి సైమా ద్వారా ఉత్తమ నటి అవార్డు అందుకుంది. తర్వాత వరుస సినిమాలు చేసింది. 2023లో స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, వంటి సినిమాల్లో నటించగా భగవంత్ కేసరి మాత్రమే ఆకట్టుకుంది. 2024లో గుంటూరు కారంలో నటించిన అది ఆశించిన ఫలితాన్నిఅందుకోలేకపోయింది. అదే ఏడాది పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అలరించింది. ప్రస్తుతం నితిన్ సరసన రాబిన్?హుడ్, రవితేజకి జోడిగా మాస్ జాతర, పవన్ కళ్యాణ్ పక్కన ఉస్తాద్ భగత్?సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. అలాగే తమిళంలో శివ కార్తికేయన్ హీరోగా వస్తున్న పరాశక్తిలో కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు హిందీలో ఓ సినిమాకి సైన్ చేసింది.

## అందం.. అభినయంతో ఆకట్టుకుంటున్న మృణాళిని రవి



మృణాళిని రవి తమిళం, తెలుగు చిత్రాలలో నటించి కథానాయకిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. సినిమాల్లో ఆమె నటనతో ప్రేక్షకులను తనదైన శైలిలో ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ తన సినిమా అప్డేట్స్, ఫొటోలతో అభిమానులను అలరిస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేరేసింది. చీరలో ఈ బ్యూటీని చుసిన కుర్రాళ్ల వావ్, సూపర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 10 మే 1995న కేంద్రపాలిత ప్రాంతం అయినా పాండిచ్చేరిలో ఓ సాధారణ తమిళ కుటుంబంలో పుట్టి, పెరిగింది మిర్నాళిని రవి. అందంతో పాటు అభినయంతో ప్రేక్షకులను తనదైన నటనకి ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. బెంగుళూరులోని ఈస్ట్ పాయింట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ పట్టభద్రురాలైంది. బెంగుళూరులోనిలో సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌గా పనిచేసింది. నటనపై ఆసక్తితో తన ఉద్యోగాన్ని విడిచిపెట్టింది. తమిళం, తెలుగు భాషలలో సుపరిచితురాలు. డబ్స్మాష్ వీడియోలను అప్‌లోడ్ చేస్తూ సోషల్ మీడియాలో పేరు తెచ్చుకుంది. దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా ఆమె వీడియోలలో ఒకదాన్ని చూసి తనను ఆడిషన్ కోసం పిలిచి తన సినిమాలో ఎంపిక చేసారు. ఆలా 2019లో సూపర్ డీలక్స్ అనే ఓ తమిళ చిత్రంలో ఏలియన్ అమ్మాయిగా సినీ అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ. తర్వాత అదే ఏడాది వరుణ్ తేజ్ గద్దలకొండ గణేష్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించి తెలుగు తెరకు పరిచయం అయింది. 2023లో సయ్యద్ సోహెల్ కి జోడిగా ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు, సుధీర్ బాబుకి జంటగా మామా మశ్చీంద్ర చిత్రాల్లో కనిపించింది. ఇటీవల తమిళ రొమాంటిక్ కామెడీ డ్రామా చిత్రం రోమియో సినిమాతో ఆకట్టుకుంది ఈ అందాల తార.


## డైరెక్టర్ అట్లీకుమార్‌తో బన్నీ సినిమా ప్లాన్






ఒకరు వెయ్యి కోట్ల క్లబ్ లో తాజాగా చేరిన సౌత్ స్టార్ – మరొకరు తన హిందీ సినిమాతో వెయ్యి కోట్లు చూసిన తమిళ డైరెక్టర్. ఇప్పుడు వీరిద్దరూ కలిస్తే 'రెండు వేల కోట్లు' అవుతుందా ఏంటని అనుకుంటున్నారు. ఏమో గుర్రం ఎగరావచ్చు. ఇంతకూ ఆ ఇద్దరు ఎవరంటారా!? స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, యంగ్ అండ్ ఎనర్జిటిక్ డైరెక్టర్ అట్లీ కుమార్. 'పుష్ప– ద రూల్' రిలీజై రికార్డులు కొట్టేయగానే బన్నీ తరువాతి సినిమా ఏంటనే చర్చ ఫ్యాన్స్ లో ఊపందుకుంది. త్రివిక్రమ్ డైరెక్షన్ లో బన్నీ సినిమా అని కొందరు, కాదు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించబోతున్నాడని ఇంకొందరు అన్నారు. వారిద్దరూ కాకుండా తమిళ దర్శకుడు అట్లీ కుమార్ తో సాగడానికి బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎందుకని బన్నీ అట్లీ వైపు మొగ్గాడు అన్న ప్రశ్నకు సరైన సమాధానమే వినిపిస్తోంది. అదేమిటంటే – అట్లీ దగ్గర బన్నీకి తగ్గ స్క్రిప్ట్ సిద్ధంగా ఉందట! అంతేకాదు శరవేగంగా ఆ సినిమాను పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికను కూడా అట్లీ రూపొందించుకున్నాడట. ఈ అంశాలు నచ్చడం వల్లే బన్నీ, అట్లీ సినిమాకు ఓటేసినట్టు సమాచారం. ఆ సినిమా షూటింగ్ జరుగుతూ ఉండగా, త్రివిక్రమ్, సందీప్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందుగా సబ్జెక్ట్ తయారు చేసుకుంటే వారి సినిమాలోనే బన్నీ నటించబోతాడనీ తెలుస్తోంది. అంతేకాదు, ఈ సినిమా కోసం ఇప్పటికే బన్నీ విదేశాలకు వెళ్ళి మేకోవర్ అయ్యాడట. అందులో భాగంగానే స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాడట. ప్రస్తుతం బన్నీకి ఆల్ ఇండియాలో ఉన్న ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొనే అట్లీ కథను రూపొందించాట. ఈ సినిమాను పాన్ వరల్డ్ మూవీగానూ సిద్ధం చేయాలని అట్లీ తపిస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో మరో కీలకమైన పాత్రకు తమిళ హీరో శివకార్తికేయన్‌ను ఎంపిక చేసుకున్నట్టూ తెలుస్తోంది. ప్రస్తుతం సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో శివకార్తికేయన్ నటిస్తున్నాడు. సుధతో తన పార్ట్ మొత్తం ఏప్రిల్ లోగా చిత్రీకరించాలని శివకార్తికేయన్ కోరినట్టు సమాచారం. మే నుండి బన్నీ సినిమాలో తాను పాల్గొనబోతున్నానని శివకార్తికేయన్ సన్నిహితులకు చెప్పినట్టూ వినిపిస్తోంది. 'అమరన్'తో తెలుగునాట కూడా క్రేజ్ సంపాదించుకున్న శివకార్తికేయన్ బన్నీ సినిమాలో నటించడమంటే విశేషమే! ఇదిలా ఉంటే బన్నీ – అట్లీ సినిమాలో హీరోయిన్ గా జాన్వీ కపూర్ నటిస్తోందట. ఆమెతో పాటు మరో ఐదుగురు విదేశీ అందాలభామలు కూడా బన్నీతో జోడీ కట్టనున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి ఏ విధంగా చూసినా, ఈ సినిమాను ఇంటర్నేషనల్ ఆడియెన్స్ ను టార్గెట్ చేసుకొనే అట్లీ తీసేలా ఉందని తెలుస్తోంది. మరి చకచకా షూటింగ్ జరిపేసి, ఈ చిత్రాన్ని ఎప్పుడు అట్లీ జనం ముందు నిలుపుతాడో చూడాలి.

## ఛావా కోసం కలెక్టర్‌కు విజ్ఞప్తి



బాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న ఛావా సినిమాను తెలుగులో విడుదల చేయనున్న విషయం తెలిసిందే. మార్చి 07న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా విడుదలకు ముందే చిక్కుల్లో పడింది. ఈ సినిమా తెలుగు వెర్షన్ విడుదలను ఆపివేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ జియా ఉల్ హక్ నేతృత్వంలోని బృందం నెల్లూరు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ లేఖలో ఛావా చిత్రం విడుదలను ఆపివేయాలని ఈ చిత్రం చరిత్రను వక్రీకరించి చిత్రీకరించబడిందని, దీని విడుదల వల్ల రాష్ట్రంలో మత సామరస్యం దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ఈ వినతిపత్రంపై నెల్లూరు జిల్లా కలెక్టర్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే సినిమా విడుదలపై తుది నిర్ణయం స్థానిక అధికారులు సెన్సార్ బోర్డు అభిప్రాయాల ఆధారంగా ఉండే అవకాశం ఉంది. మరోవైపు ఈ విషయం సోషల్ మీడియాలో కూడా విస్తృత చర్చకు దారితీసింది, కొందరు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుండగా.. మరికొందరు ఫెడరేషన్ ఆందోళనలను సమర్థిస్తున్నారు. ఛావా సినిమా విషయానికి వస్తే.. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది..

## 300 కోట్లు దాటిన సంక్రాంతికి వస్తున్నాం



విక్టరీ వెంకటేష్ నటించిన సినిమాలు ప్రేక్షకులకి ఏ మాత్రం బోర్ కొట్టించవు. సూపర్ హిట్ కాకపోయిన మినిమం ఆడతాయి. ఆయన నటించిన తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. ఈ మూవీ సంక్రాంతి కానుకగా వచ్చి సూపర్ హిట్ అయింది. థియేటర్లలో రూ. 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించి రికార్డు సృష్టించింది.రీసెంట్‌గా 50 రోజులు కూడా పూర్తి చేసుకుంది. 92 సెంటర్లలో 50 రోజులు పూర్తి కావడంతో ఈ మైలురాయి తమ ఎగ్జిబిటర్లు, పంపిణీదారుల అచంచలమైన అంకితభావంతో సాధ్యమైందని, వారు సినిమాను అన్ని మూలలకు చేరేలా చూశారంటూ దర్శకుడు అనీల్ రావిపూడి ఎమోషనల్ ట్వీట్ చేశారు. అయితే ఇంత మంచి హిట్ తర్వాత వెంకటేష్ కథల విషయంలో చాలా జాగ్రత్తలు పడుతున్నాడట. ఏ సినిమా పడితే ఆ సినిమా చేయకుండా ప్రేక్షకులకి మరింత వినోదం పంచేలా సినిమా చేయాలని అనుకుంటున్నాడట. సంక్రాంతికి వస్తున్నాం సినిమా రిలీజ్ తర్వాత వెంకటేష్ దాదాపుగా 25కు పైగా కథలు విన్నాడని టాక్. అయితే వాటిలో వెంకీ ఒక్కటి కూడా ఓకే చేయలేదు అని టాక్ . ఏ మాత్రం కొద్దిగా బాలేదు అని అనిపించినా ఎంత పెద్ద డైరెక్టర్ అయిన కూడా వెంకటేష్ మొహమాటం లేకుండా నో చెప్పేస్తున్నాడట. అందుకు కారణం గత అనుభవాలే మరి. వెంకటేష్ ప్రధాన పాత్రలో రూపొందిన ఎఫ్ 2, ఎఫ్ 3 చిత్రాలు ఎంత పెద్ద విజయం సాధించాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాల తర్వాత శైలేష్ కొలను డైరెక్షన్‌లో సైంధవ్ అనే యాక్షన్ సినిమా చేశాడు. ఆ మూవీ పెద్ద డిజాస్టర్‌గా మిగిలింది. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్‌ను కంటిన్యూ చేయాలని భావిస్తున్న వెంకటేష్ కథల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాడట.


## వీరి పిచ్చి పీక్స్‌లోకి వెళ్లింది..

**వంద రూపాయల నోటుపై గాంధీజీ ప్లేస్‌లో అల్లుఅర్జున్ ఫోటో**



పుష్ప సినిమాతో బన్నీ (అల్లుఅర్జున్) నేషనల్ అవార్డ్ కూడా అందుకున్నాడు. ఇక రీసెంట్‌గా పుష్ప2 చిత్రంతో పలకరించగా, ఈ మూవీ కూడా సూపర్ డూపర్ హిట్ అయింది. ఏదేమైన పుష్ప ఫ్రాంచైజీతో అల్లు వారబ్బాయి అందరివాడు అయిపోయాడు. ఇప్పుడు ఆయన తదుపరి సినిమాల గురించి చర్చ జోరుగా నడుస్తుంది. పలువురు దర్శకుడు క్యూలో ఉండగా,ముందుగా ఏ డైరెక్టర్‌తో చేస్తాడా అని అందరి ముచ్చటించుకుంటున్నారు. అయితే అల్లు అర్జున్ ఈ విషయంలో ఏ మాత్రం తొందరపడడం లేదు. పుష్ప కోసం అనుకోకుండా ఐదేళ్లు తీసుకున్నానని.. ఇకపై ఏడాదికి రెండు సినిమాలు కాకపోయినా కనీసం ఒక్కటైనా చేస్తానంటూ ఆ మధ్య అభిమానులకు బన్నీ ప్రామిస్ చేశారు. అయితే ఆయనకి ఇప్పుడు ఉన్న మార్కెట్ దృష్ట్యా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాస్త కష్టమే. మొన్నటి వరకు త్రివిక్రమ్‌తో సినిమా అన్నారు. సడన్‌గా రేసులోకి అట్లీ వచ్చారు. త్రివిక్రమ్ సినిమా ఇప్పట్లో ఉండకపోవచ్చని నాగవంశీ కూడా ఆ మధ్య హింట్ ఇచ్చారు. దాదాపు అట్లీ, బన్నీ కాంబో ఫిక్సైపోయినట్లే. అట్లీ ప్రస్తుతం తన టీంతో అల్లు అర్జున్ కోసం స్టోరీ సిట్టింగ్స్ మొదలు పెట్టారు. సన్ పిక్చర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో ప్లాన్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే అల్లు అర్జున్ క్రేజ్ రోజు రోజుకి ఏ రేంజ్‌లో పెరుగుతుందో మనం చూస్తూనే ఉన్నాం. ఆయనకి ఆర్మీ కూడా ఉంది. కొందరు అభిమానులు బన్నీని ఎక్కడికో తీసుకెళ్లాలని పిచ్చి పనులు చేస్తున్నారు. తాజాగా వంద రూపాయలు నోటుపై బన్నీ ముఖ చిత్రం ఉన్న ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గాంధీ తాతని బదులు పుష్పరాజ్ ని పెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు పుష్పరాజ్ ఫ్యాన్స్. కాని దీనిని కొందరు తప్పు పడుతున్నారు. మీ పిచ్చి పీక్స్ కి వెళ్లిందిగా అని కామెంట్ చేస్తున్నారు.

## రాంగోపాల్‌వర్మకు హైకోర్టులో ఊరట



టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమాకు సంబంధించి నమోదైన కేసులో విచారణపై హైకోర్ట్ స్టే విధించింది. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు కొంతమంది వ్యక్తులను ఉద్దేశించి తీయడంతో పాటు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆర్జీవీపై మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బండారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన సీఐడీ పోలీసులు ఆర్జీవీకి నోటీసులు ఇవ్వడంతో పాటు విచారణకు హాజరుకావాలని కోరారు. అయితే సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశాడు. అయితే ఈ పిటిషన్‌కి సంబంధించి ఆర్జీవీ తరపు న్యాయవాదులు నేడు తమ వాదన వినిపిస్తూ.. 2019లో విడుదలైన సినిమాపై ఇన్నాళ్లకు ఫిర్యాదు చేయడం సమంజసం కాదని వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఫిర్యాదు చేయడం ఏంటి? అని ప్రశ్నించింది. అలాగే ఈ కేసుపై విచారణకు స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్జీవీపై సీఐడీ తదుపరి చర్యలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

## ఐపీఎల్ 2025 లో బీసీసీఐ కఠిన నిబంధనలు


ఆటగాళ్ల క్రమ శిక్షణ కోసం కొత్త ఆంక్షలు!!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 త్వరలోనే మొదలు కానుంది. మొత్తం 10 ఫ్రాంచైజీలకు కొత్త నిబంధనలు అమలు చేయనుంది బీసీసీఐ. ఈ నిబంధనలు ఆటగాళ్లతో పాటు కుటుంబసభ్యులకు కూడా వర్తించనుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇవి కాస్త కఠినమైన ఆంక్షలే. ఆటగాళ్లు ఇకపై టీమ్ బస్సులోనే ప్రయాణ చేయడం, కుటుంబసభ్యులు డ్రెస్సింగ్ రూమ్స్‌లో ప్రవేశించకూడదనే నిబంధనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో పాల్గొనే ఆటగాళ్లు ప్రాక్టీసు కోసం టీమ్ బస్సులోనే ప్రయాణించాల్సి ఉంటుంది. వ్యక్తిగత వాహనాల్లో రాకూడదు. ఐపీఎల్ మ్యాచ్ అనంతరం జరిగే ప్రజంటేషన్ వేడుకల్లో స్లీవ్‌లెస్ జెర్సీలు ధరించకూడదు. ఫార్మల్ డ్రెస్సింగ్ ఉండాలి. ఇది పాటించకపోతే మొదటిసారి వార్నింగ్ ఇస్తారు. రెండోసారి జరిమానా విధిస్తారు. ఆటగాళ్లు తమ గుర్తింపు కార్డును విధిగా వెంట తెచ్చుకోవాలి. ఐపీఎల్ ప్రాక్టీసు రోజుల్లో కుటుంబసభ్యులు, స్నేహితులు డ్రెస్సింగ్ రూమ్‌లో ప్రవేశించడానికి వీల్లేదు. మ్యాచ్ ప్రాక్టీసు జరిగేటప్పుడు మాత్రమే సిబ్బందిని డ్రెస్సింగ్ రూమ్‌లోకి అనుమతిస్తారు. ఆటగాళ్ల స్నేహితులు, కుటుంబసభ్యులు ఇతర వాహనాల్లో ప్రయాణం చేయాలి. బౌండరీ లైన్ వెలుపల ఉన్న ఎల్ఈడీ బోర్డులపై బంతిని కొట్టకూడదని బీసీసీఐ హెచ్చరించింది.

# క్రీడోదయం

# తెలంగాణ ప్రీమియర్ లీగ్ వచ్చేస్తోంది

### హైదరాబాద్?లో కొత్త క్రికెట్ స్టేడియానికి అడుగులు



### 150 ఎకరాల్లో స్టేడియం నిర్మాణం

హైదరాబాద్‌లో కొత్త క్రికెట్ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటున్నట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు తెలిపారు. అలాగే తెలంగాణలో 10 ఉమ్మడి జిల్లాల్లో పది కొత్త మైదానాలను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. రీసెంట్?గా ఈటీవీ భారత్?కు జగన్ మోహన్ రావు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఎక్స్?క్లూజివ్? ఇంటర్వ్యూలో ఆయన కీలక విషయాలు వెల్లడించారు. 'హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అనేది తెలంగాణ మొత్తానికి చెందినది. నాలుగు కోట్ల ప్రజలకు చెందినది. హైదరాబాద్?లో ఒకే మైదానం ఉంది. జింఖానాలాంటి సదుపాయాలున్న స్టేడియాలను 10 ఉమ్మడి జిల్లాల్లో నిర్మించాలనుకుంటున్నాం. రాజీవ్ గాంధీ స్టేడియం సీటింగ్ కెపాసిటీ 37,000. నేను తెలంగాణ ప్రభుత్వాన్ని 100 ఎకరాలకు పైగా భూమిని ఇవ్వాలని అభ్యర్థించాను. అక్కడ 60,000-లక్ష మంది కూర్చునే సామర్థ్యం గల స్టేడియాన్ని నిర్మించాలనుకున్నాము' 'తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఇదే విషయంపై అభ్యర్థించాం. దీనికి సానుకూలంగా స్పందిస్తూ 150 ఎకరాలు ఇస్తామని ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. మేము 100 ఎకరాలు అడిగితే, ప్రభుత్వం కొత్త స్టేడియం కోసం 150 ఎకరాలు ఇస్తామని చెప్పింది. అక్కడ 30-40 మినీ స్టేడియాలు, కార్ పార్కింగ్?తో కూడిన పెద్ద మైదానాన్ని నిర్మిస్తాం. ఒకటి లేదా రెండేళ్లలో మేము ఆ ప్రక్రియను ప్రారంభిస్తాం' అని జగన్? మోహన్ రావు తెలిపారు. బేగంపేట్ విమానాశ్రయానికి సమీపంలో 4,000- 5,000 ఎకరాల భూమితో కొత్త నగరాన్ని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి నాకు చెప్పారు. అందులోనే క్రీడా సౌకర్యాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని ఆయన అన్నారు. గోల్ఫ్ అసోసియేషన్, ఇతర అసోసియేషన్లకు అక్కడే భూమి ఇస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్?కు కూడా అక్కడే 150 ఎకరాల భూమిని కేటాయిస్తారు. ఐపీఎల్?లో తెలంగాణకు చెందిన ఎక్కువ మంది ప్లేయర్లను ఫ్రాంచైజీలు తీసుకోలేదు. సిరాజ్, తిలక్ వర్మను మాత్రమే రెండు ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాయి. నేను చాలా ఐపీఎల్ ఫ్రాంచైజీలను మరికొంత మంది ఆటగాళ్లను తీసుకోవాలని అభ్యర్థించాను. కానీ, వారి అవసరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారు. మన ఆటగాళ్లను ఐపీఎల్?లో తీసుకోవట్లేదు. ముంబయి, కర్ణాటక, చెన్నై (తమిళనాడు) లీగ్?ల్లో ఆడిన ప్లేయర్లను కొనుగోలు చేస్తున్నారు. అందుకే తెలంగాణ ప్రీమియర్ లీగ్ ప్రారంభిస్తున్నాం. ఐపీఎల్?లో ఎంపికయ్యేందుకు ఆటగాళ్లకు ఈ లీగ్ బాగా ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఐసీసీ ఛైర్మన్, బీసీసీఐ మాజీ కార్యదర్శి అనుమతి ఇచ్చేందుకు సహకరించారు. తెలంగాణ ప్రీమియర్ లీగ్ కు అనుమతి ఇచ్చినందుకు బీసీసీఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హేమాంగ్ అమీన్?కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఐపీఎల్ ముగిసిన తర్వాత జూన్?లో తెలంగాణ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కావొచ్చు. టీపీఎల్?ను మొదటి రెండేళ్లు 6-8 జట్లతో ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నాం. ఆ తర్వాత అవసరం అయితే 10 జట్లను ఏర్పాటు చేస్తాం. అపెక్స్ కౌన్సిల్, ఏజీఎంలతో సంప్రదించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటాం. కొత్త ప్రతిభను ప్రోత్సహించడానికే టీపీఎల్. కొత్త ఆటగాళ్లను తీసుకొని వారికి ఉప్పల్ స్టేడియం, మా అకాడమీలలో కోచింగ్ ఇవ్వాలనుకుంటున్నాం. రాజీవ్ గాంధీ స్టేడియంలో టీపీఎల్ అన్ని మ్యాచ్?లు జరుగుతాయి.

# దక్షిణాఫ్రికా మోస్ట్ అన్ లక్కీ జట్టు

### సెమీస్‌లో ఎక్కువసార్లు ఓడిన జట్టుగా రికార్డు




ఐసీసీ టోర్నీల్లో దక్షిణాఫ్రికాకు ఇంకా దురదృష్టం వెంటాడుతూనే ఉంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టేబుల్ టాపర్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా సెమీస్‌లో మరోసారి ఓడిపోయింది. సెమీస్‌లో ఓడిపోవడం షరా మామూలే అన్నట్టుగా కివీస్ చేతిలో పరాజయంతో ఇంటి దారిపట్టింది. దక్షిణాఫ్రికాలో అగ్రశ్రేణి ఆటగాళ్లున్నారు. మ్యాచ్‌ను నిలబెట్టి నెగ్గించే సత్తా సామర్థ్యం కలిగిన ప్లేయర్లు ఉన్నారు. అయినా ప్రతిసారీ అదే దురదృష్టం ఓటమి రూపంలో వెంటాడుతుంటుంది. లీగ్ దశ వరకూ అద్భుతంగా ఆడి ఆ తరువాత వెనుదిరగడం ఆ జట్టుకు అలవాటుగా మారింది. ఇప్పటి వరకూ ఐసీసీ వన్డే టోర్నీల్లో 10 సార్లు సెమీఫైనల్స్ ఆడిన ప్రోటీస్ జట్టు 9 సార్లు ఓడిపోయింది. సెమీస్‌లో ఎక్కువసార్లు ఓడిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. ప్రతిసారీ భారీ అంచనాలతో అడుగు పెట్టడం ఆ తరువాత ఒత్తిడికి గురై ఓడిపోవడం సాధారణమైపోయింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 1998 తొలి ఎడిషన్ గెలిచిన దక్షిణాఫ్రికా ఆ తరువాత ఏ మెగా టోర్నీలోనూ విజయం సాధించలేదు. 2000, 2002 ఛాంపియన్స్ ట్రోఫీల్లో సెమీ ఫైనల్స్‌కు చేరినా రెండు సార్లు టీమ్ ఇండియా చేతిలో ఓడిపోయింది. 2006, 2013 సీజన్లలో కూడా సెమీస్‌లో అడుగుపెట్టి ఓడిపోయింది. ఇప్పుడు తాజాగా 2025లో కూడా సెమీస్ వరకూ టేబుల్ టాపర్గా నిలిచి న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. వన్డే ప్రపంచకప్‌లో కూడా దక్షిణాఫ్రికా పరిస్థితి ఇలానే ఉంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సంయుక్తంగా ఆతిధ్యమిచ్చిన 1992 ప్రపంచకప్ వాస్తవానికి దక్షిణాఫ్రికాకు తొలి వరల్డ్ కప్. మొదటి ప్రయత్నంలోనే సెమీస్‌కు చేరింది. వర్షం కారణంగా ఇంగ్లండ్ చేతిలో ఓడిపోయింది. 1999 ప్రపంచకప్‌లో కూడా సెమీస్‌లో అడుగుపెట్టి ఆస్ట్రేలియాతో గెలవాల్సిన మ్యాచ్ను టై చేసుకుంది. రన్‌రేట్ ఆధారంగా ఆస్ట్రేలియా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆ తరువాత 2007లో ఆస్ట్రేలియా చేతిలో, 2015లో న్యూజిలాండ్ చేతిలో ఇదే పరిస్థితి. 2015 సెమీఫైనల్ అయితే పూర్తిగా దక్షిణాఫ్రికా స్వయం కృతాపరాధం. ఈ మ్యాచ్‌లో వర్షం కారణంగా 43 ఓవర్లకు మ్యాచ్ కుదించడంతో ప్రోటీస్ జట్టు నిర్ణీత 43 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం కివీస్ టార్గెట్ 298 అయింది. ఈ మ్యాచ్‌లో గ్రాంట్ ఇలియట్‌ను రన్ అవుట్ చేసే ఛాన్స్‌ను దక్షిణాఫ్రికా మిస్ చేసుకోవడంతో మ్యాచ్ చేజారిపోయింది. తాజాగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో కూడా ఓటమితో కంట తడిపెట్టుకున్న దృశ్యాలు ఇప్పటికీ క్రికెట్ అభిమానులు మర్చిపోలేరు.

## భారత్ కు ఛాంపియన్స్ ట్రోఫీ దక్కేనా.. !

ఫైనల్ లో భారత్ తో తలపడనున్న న్యూజిలాండ్

ఇప్పటివరకు భారత్ పై కివీస్ దే పైచేయి

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఫస్ట్ సెమీ ఫైనల్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. ఈ రెండు జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ బిగ్ మ్యాచ్ దుబాయ్ వేదికగా ఆదివారం అంటే మార్చి 9 న జరుగుతుంది. భారత్, న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో కెన్యాలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో భారత్ పై న్యూజిలాండ్ పై నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. ఇక 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లోనూ భారత్ పై కివీస్ దే పై చేయి. ఈ మ్యాచ్ లో భారత్ ను న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. న్యూజిలాండ్ గెలిచిన రెండు ఐసీసీ టోర్నీలో భారత్ పైనే గెలవడం విశేషం. ఈ రెండు ఫైనల్స్ లో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవటానికి భారత్ కు ఇది మంచి అవకాశం. భారత్ విషయానికి వస్తే 2002లో గంగూలీ కెప్టెన్సీలో శ్రీలంకతో కలసి జాయింట్ విన్నర్‌గా నిలిచింది. శ్రీలంక ఆతిధ్యమిచ్చిన ఈ టోర్నీ ఫైనల్ వర్షం కారణంగా జరగలేదు. 2013 లో భారత్ ధోనీ కెప్టెన్సీలో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచింది. ఇంగ్లాండ్ వేదికగా జరిగిన ఈ ఫైనల్లో 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే భారత జట్టు, న్యూజిలాండ్ ఐసీసీ ఫైనల్స్‌లో తలపడటం ఇదేం తొలిసారి కాదు. గతంలో రెండు సార్లు ఫైనల్స్‌లో ఢీ కొన్నాయి. మొదటగా 2000 ఐసీసీ నాకౌట్ ట్రోఫీ ఫైనల్. ఈ పోరులో భారత్ పై న్యూజిలాండ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో క్రిస్ కెయిర్న్స్ అద్భుత సెంచరీతో (113 బంతుల్లో 102) మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడి విజయాన్ని లాగేసుకున్నాడు. అప్పుడు భారత జట్టుకు గంగూలీ సారథిగా వ్యవహరించగా, న్యూజిలాండ్ కు స్టీఫెన్ ఫ్లెమింగ్ సారథిగా వ్యవహరించాడు. మొదట భారత జట్టు 50 ఓవర్లలో 264/6 చేయగా.. అందులో గంగూలీ 117 శతకం బాదాడు. సచిన్ 69 పరుగులు చేశాడు. అయితే మిడిలార్డర్ లో రాహుల్ ద్రావిడ్, వినోద్ కాంబ్లీ, యువరాజ్ సింగ్ విఫలయమ్యారు. అనంతరం భారత జట్టు నిర్దేశించిన లక్ష్యాన్ని కెయిర్న్స్ సాయంతో న్యూజిలాండ్ ఛేదించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609